ఘనవృత్తం

(కాళిదాసకృత మేఘసందేశోత్తర కావ్యం)

శ్రీ కోరాడ రామచంద్ర శాస్త్రి

ప్రకాశకులు

కోరాడ వేంకటరమణ

2021

శ్రీ కోరాడ రామచంద్ర శాస్త్రిగారు (1815-1900) తొలి స్వతంత్ర తెలుగు నాటకము 'మంజరీమాధుకరీయము' కర్తగా ప్రసిద్ధిచెందారు. వారు ముప్పైకి పైగా సంస్కృత ఆంధ్ర గ్రంథాలు రచించారు.

శ్రీ రామచంద్ర శాస్త్రిగారు రచించిన సంస్కృత కావ్యాల్లో ప్రసిద్ధి పొందిన 'ఘనవృత్తం' అనే కావ్యము కాళిదాసుని 'మేఘసందేశం' కావ్యానికి ఉత్తరకథ. 1850 ప్రాంతాల్లో రచించిన ఈ కావ్యాన్ని వారి తనయులు శ్రీ దుర్గానాగేశ్వర శాస్త్రిగారు మొదటిసారిగా 1908 లో లఘుటీకతో ప్రచురించారు. 1917 లో శాస్త్రిగారి మనుమడు శ్రీ కోరాడ రామకృష్ణయ్యగారు సంస్కృత శ్లోకములతోపాటు, శ్లోకములకు సరియగు తెలుగు పద్యములు శ్రీ మల్లాది అచ్యుతరామశాస్త్రి గారిచేత వ్రాయించి ప్రచురించారు. పాఠకులకు సులభంగా శ్లోకము, తాత్పర్యముతో 'డిజిటల్' పుస్తకంగా అందించడానికే ఈ ప్రస్తుత ప్రయత్నం!

ఘనవృత్తం కథ: కుబేరుని కొలువులో ఉన్న ఒక యక్షుడు కర్తవ్యాన్ని విస్మరించడం వలన యజమాని శాపానికి గురియై, కొలువునుండి ఒక సంవత్సరం పాటు బహిష్కరింపబడి, చిత్రకూటం వద్ద రామగిరి అరణ్యాలలో తిరుగుతూ ఉంటాడు. ప్రియురాలి ఎడబాటుతో ఉన్న ఆ యక్షుడు, తన వియోగంతో తన ప్రేయసి కృశించి దుఃఖిస్తూ ఉంటుందని తలచి, ఆషాఢం సమీపించినపుడు కనిపించిన ఒక మేఘం ద్వారా తన ప్రియురాలికి సందేశం పంపుతాడు. సందేశమాత్రమును తెలుపునది కావున అది 'మేఘసందేశం' అని పేరుపొందింది. శ్రీ రామచంద్ర శాస్త్రిగారు మేఘసందేశమునకు ఉత్తరకథలో మేఘుని సందేశ నివేదనము, యక్షఅంగనా స్థితి, శాపాంతమున యక్ష యక్షఅంగనా సంగమము మొదలగు అంశాలను విపులీకరించారు. యక్ష సందేశమును విన్న తరువాత మేఘుని వృత్తాంతమును తెలుపునది కావటంవలన 'ఘనవృత్తం' అయింది. మందాక్రాంత వృత్తంలో ఉన్న ఈ కావ్యం రెండు సర్గలలో 175 శ్లోకాలతో రచింపబడినది.

*****

గణేశాయనమః

ఘనవృత్తే

ప్రథమస్సర్గః

శ్లో॥ ఇత్యుక్తోఽసౌసపదిజలదస్తేన దీనాత్మ నాలం
శ్రుత్వాకామం సరసహృదయప్రాగ్రణీ త్వాత్ప్ర హృష్టః ।
లోకేదీనా వనమనుపమం పుణ్యమాదత్త ఏవం
సంతః ప్రోచుస్తదిహహిమయాతోషణీయస్సఖామే ॥ 1 ॥

తాత్పర్యము :

శ్రీమహాకవి కాళిదాసునిచే రచియింపబడిన మేఘసందేశమందు వియోగ తాపముచే దీనుడైన యక్షునిచేఁ దెల్పబడిన తాఁబోవవలసిన మార్గముగలవాడై, మేఘుడు "భర్తుర్మిత్రం ప్రియమవిధవే" యని తన్ను దానెఱింగించుకొను రీతిని "బ్రూయా ఏవం, తవ సహచరో రామగిర్యాశ్రమస్థః" అనుట మొదలుగ నాయక్షుని సందేశపూర్వకమైన ప్రార్థనమువిని సరసులలో శ్రేష్ఠుడుగనుక, వారియనురాగమునకు మిగుల సంతసించి యిట్లుతనలో తా ననుకొనెను. లోకములో దీనరక్షణము మిగుల పుణ్యమని పెద్దలు చెప్పుదురు గాన నద్దాని నేనొనర్చి నా స్నేహితుడగు యక్షుని సంతోషపెట్టెదను.

శ్లో ॥ సామాన్యార్థి హితవితరణా నందనంనందనంస్యా
దిష్టార్థానాం యశసివిమలెస్థాస్ను తాం స్వేష్టలాభే
చేతోహా సంస్వయమను భవన్యాచ కేష్టం స్వశక్యం
యోనో కుర్యాత్ప్రకృతి కఠినస్సాధురిత్యేవమన్యై ॥2 ॥

తాత్పర్యము :

లోకమున బుద్ధిమంతుడు తనకోరికలలో శాశ్వతమై నిర్మలమైన కీర్తిని సాధించుటకై మిగుల బ్రయత్నించుచుండును. అట్టి స్థిరతర మగు కీర్తినే కాక తదితరములగు వాని యభీప్సితముల చేకూర్చుటవిషయములో సాధారణముగా యాచకులయొక్కయు నందుఁదనతో సమానులునగు వారిమనోరథముల నెఱవేర్చుటయనునది కల్పవృక్షమువంటిదియగును, ఎవడు తాను సుఖమునుభవించుచుఁ జేత నైన యుపకారము యాచకులకుఁజేయడో వానికంటె క్రూర స్వభావముగలవాడే యోగ్యుడని

తలచెదను. పరోపకారము సర్వ శ్రేయోదాయకమనియు పరోపకారబుద్ధిలేనివాడు క్రూరుడనియు ముఖ్య తాత్పర్యము.

శ్లో॥ ప్రాణాన్దత్వారుచిరయశ సాద్యాపి జీమూతవాహః
పక్షీంద్రా యోరగతతికృ తెమౌనివర్యోదధీచిః ।
శక్రాదిభ్యః ప్రముదితహృదాస్వీయ కాయంహిద త్వా
పౌరస్త్యౌ తావివని వసతః కింవదాన్యత్వకల్పం ॥ 3 ॥

తాత్పర్యము :

వెనుకటిశ్లోకమునఁ జెప్పబడిన పరోపకారమచ్చంబగు కీర్తిఁ జేకూర్చి స్వవాంఛితములఁ దీర్పఁ దోడ్పడుటనీ రెండు పురాణ ప్రసిద్ధములగు నుదాహరణంబులచే వ్యక్తీకరించుచున్నాడు. జీమూతవాహనుడు "దేవతాజాతులలో నొకరగు విద్యాధరులకు చక్రవర్తి, గరుత్మంతుఁడు పాములను దినములవరుసగా భక్షించుచుండ, జీమూతవాహనుఁడు దనప్రాణముల వానికి నాహారముగ నొసఁగెనని నాగానందమను నాటక మునఁ బ్రసిద్ధము. వృత్రాసురునిఁ జంపుటకు దేవేంద్రుఁడు దధీచి మహామునిని బ్రార్థింప నాయన తన వెన్నెముక నతి ధైర్యముతో నీఁగా, నద్దాని నాయుధముగఁ జేకొని శత్రుసంహారము గావింప గల్గెనని భాగవత కథ. కావున వారిరువురు కీర్తిచే నిప్పటికిని బ్రతికియుండిన వారివలె లోకమునఁదలంపఁబడుచున్నారు. కావున దానమునకు సాటి మఱియొకటి లేదని తెలియుచున్నది. (మఱియు వదాన్యత్వముత్తమ నాయక లక్షణములలో నొకటి) కావున నేను వర్తమానము చెప్పి యక్షస్త్రీ ప్రాణదానముఁ జేయగలుగుటచే, స్వల్పకార్యము చేతనే, అనగా, దధీచి మొదలగువారివలెఁదమ ప్రాణములఁ గోల్పోకయె, (మేఘుడుదకస్వరూపుడు గాన మాటమాత్రము చేతనేయని తార్పర్యము.

శ్లో॥ జీమూతంమాంనిగదతిజనస్సర్వదాఖర్వభావా
ద్రక్ష్యస్స్వార్థః పరమవహిత ప్రేక్షిణాదక్షిణేన
స్వాభిఖ్యానంనయతినచసద్యుక్తి యాదృచ్ఛికత్వం
తస్మాన్నో కింపరమసుహితం ప్రాణిభోజ్యం శరీరమ్ ॥ 4 ॥

తాత్పర్యము :

లోకములో నన్ను జీమూతమను ప్రసిద్ధ నామము చేఁ బిలుచుచుందురు. జీమూతమనఁగా, జీవనస్య మూతః = పుటబన్ధః జీమూత అని కాన్పించుచున్నది. జీవనమనగా నీళ్లనియు, ప్రాణములనియుఁ గూడ నర్థము. కావున జలదుఁడు "ధూమజ్యోతిస్సలిల మరుతాం సన్నిపాతః" అనుటచే నీళ్ల నిచ్చువాడును కాక ప్రాణముల నిచ్చువాఁడు నగుచున్నాడు. లోకములో బుద్ధిమంతుఁడు తన నామమును సార్థకము జేసికొనఁ బ్రయత్నింపవలయును. కావున జీమూతుఁడనగు నేను యక్షదంపతులకన్యోన్య కుశల వార్తా ద్వారా జీవనమిచ్చి, యందువలన సార్థక నాముఁడను గావలెను. వ్యుత్పత్తి సిద్ధమగు తన నామము నెవఁడు సార్థక్యము నొందింపఁడో వాడు తనకే యహితమును జేసికొన్న వాడగుచున్నాడు. మరణానంతరము "కాకాది జంతువుల పాలగు నీశరీరము" శాశ్వతమగు కీర్తికంటె నెక్కువ కాదు. కాన సర్వదా పరోపకారము జేయుట ముఖ్యమని తాత్పర్యము.

శ్లో॥ ఇత్యాద్యాత్మ న్యమృత సదనే సంవిచింత్యాంబువాహః
కర్తుంమిత్రేప్సితకృతి మథోయత్న వాన్సంబభూవ ।
కోవానస్యాత్ ప్రణయవశతోయాచ మానేవయస్యై
శక్యం కార్యం స్వగతి వశత స్సాధితుంసప్రయత్నః ॥ 5 ॥

తాత్పర్యము :

మేఘుఁడు పైఁ జెప్పినట్లుగా ననుకొని యక్షుని కోర్కెదీర్పఁదల పెట్టెను. స్నేహముంబట్టి తనకు స్వాధీనమైన యొక పనిని జేకూర్పఁదన చెలికాడు కోరఁగా, యధాశక్తి నెవఁడు చేయ బ్రయత్నింపఁడు.

శ్లో॥ నిర్గచ్ఛన్ సత్రిదివవసతింపర్వ తేనానుయాతం
వీణా క్వాణాంతరితశకుని శ్రేణి నాదాంతరాళం ।
ధాత్రం కాబ్జాకరరుహలసత్పుండరీకం మునీంద్రం
పశ్యన్విప్రద్వయ మహతి కాలోక దృష్టార్థసిద్ధిః ॥ 6 ॥

తాత్పర్యము :

కుబేరుని పట్టణమును గురించి వెడలనుంకించు మేఘునకు ప్రథమమునఁ గలిగిన శుభశకునములఁ జెప్పుచున్నాడు. మేఘుఁడు ప్రయాణమైపోవునపుడు, పర్వత నారదులు స్వర్గమునకు వెళ్లుచు, వీణెవాయించుకొనుచు, నెదురుపడఁగనిరువురు బ్రాహ్మణులును, వీణెయుగనఁబడిన శుభశకునములచేఁ గార్యసిద్ధియౌను సుమాయని

సంతోషించిన వాడాయెను.

శ్లో॥ ఏతౌదృష్ట్వాసవినయమతిస్సంప్రక్లిప్త ప్రణామ
స్తద్దత్తాశీర్వచన ఫలిత ప్రాయహృద్యార్థ సిద్ధిః।
గత్వాగ్రేసత్ఫలభరనమద్భూరుహంశ్లిష్టవల్లిం
ప్రాపామోదంనిరుపమమసావుత్తరాశాంయియాసుః ॥ 7 ॥

తాత్పర్యము :

ఆ మేఘుడు, పర్వత నారదులకు మిక్కిలి యడకువతో నమస్కరించి వారిచ్చిన యాశీర్వాదముచేఁదాఁజేయబోవు యక్షాంగనాప్రాణదాన కార్యము సఫలమగునని నిశ్చయించి, ఉత్తరదిక్కుగా ప్రయాణమై, యెదుట తీగెలచేఁజుట్టుకొనఁబడిన చాలపండ్లుగల చెట్టును చూచి దంపతులకిట్లే సంగమమును, సుఖప్రాప్తియు కాగలదని తలంచినవాఁడై చాల సంతోషించెను.

శ్లో ॥ తత్త దృక్షోదితనగ పురీద్వీపవత్యాదిలక్ష్మీ
ప్రాప్తామోదః పథిసనిరతం ప్రాపయక్షేశగుప్తాం ।
యక్ష్యాలోకత్వరితహృదయస్సద్గురోస్సద్మ శిష్యో
వానిశ్శంకంసురపతి పురస్పర్థినీంరాజధానీం ॥ 8 ॥

తాత్పర్యము :

మేఘుడా యక్షుడు చెప్పిన దేవగిర్యాదులగు కొండలను, శ్రీవిశాలమగు విశాలాపట్టణము మొదలగు పట్టణములను, గంగచర్మణ్వతి మొదలగు నదులను మార్గమున బోవుచుఁజూచి, యక్షునిచే వర్ణింపఁబడిన వాని వాని సౌభాగ్యమును స్వయముగాఁ జూచిన వాఁడగుటచే మిగుల సంతోష భరితుఁడయ్యెను. కాని వీనిఁజూచి సంతోషించుచు కాలయాపనఁ జేయుట వీనికి తగవు కాదు. “దిన సగణ నాతత్పర” యైయాయక్ష కాంత ప్రియ సమాగమమునకై వేచియుండును. కావుననే మార్గమున నాలస్యము చేయవలదని “గంతుమాశువ్యవస్యేత్” అనియు “స్థిత్వాతస్మిన్వనచరవధూ భుక్త కుంజె ముహూర్తం” అనియు “ఛాయాదానాత్ క్షణపరిచితః” యనియు యక్షుఁడు మేఘుని సాధ్యమైనంత త్వరగా ప్రియురాలికి వార్త గొంపొమ్మని చెప్పియంపెను. దీనరక్షణము సాధువులకు సహజము గావున, నీ మేఘుఁడును వియోగదుఃఖపీడితయగు నాయక్షి

యెట్లుండునోయని "యక్ష్యాలోక త్వరితహృదయుఁడై కుబేరునిచేఁ బాలింపబడుచున్న నాయలకాపట్టణముఁ జేరెను.

శ్లో॥ తేనోక్తాదప్యధిక విభవం వీక్షమాణః పురీంద్రం
శశ్వజ్జ్ఞాతాద్భుతనముదయస్సంప్రహృష్యన్నితాంతం ।
ప్రజ్ఞానాలీవిలసన పరిజ్ఞాతత ద్గేహభాగ
స్తస్థౌ హైమావృతనలపదంతద్గృహంమన్యమానః ॥ 9 ॥

తాత్పర్యము :

ఆయక్షుఁడు చెప్పినదానికన్న నాపట్టణము మిగుల సౌందర్యముగలదై గొప్పయైశ్వర్యముతోఁ గూడియుండెను. ఆపట్టణమునుఁ జూచినకొలది హెచ్చుగుచున్న యాశ్చర్యముగలవాఁడై, వెనుక యక్షుడు తనకుఁజెప్పిన గుర్తులచే (అనగా క్రీడా శైలము, బాలమందారవృక్షము, మాధవీ మంటపము, తన్మధ్యస్థమగు కాంచనీవాసయష్టి, ఆగృహము యొక్క వాకిటనున్న శంఖపద్మములు మొదలగువానిచె) నది యక్షగృహమని గుర్తించి, యక్షుఁడు చెప్పిన ప్రకారమచ్చట క్రీడా శైలమందలి సానువులమీదఁ గూర్చుండెను. అప్పుడు వాని కాగృహము మంచునే నావరింపబడి కాంతిహీనమగు పద్మములుగలదై శోభలేక యుండిన సరస్సువోలెఁ గాన్పించినది. భర్తయింట లేనందున నాయక్ష కాంత గృహమును సింగారింపకుంటచే కాంతిహీనమని తాత్పర్యము.

శ్లో ॥ శ్రీ దేవ్యాస్త చ్చరణకమలధ్యాన నిర్వృత్త చిత్తా
హృత్తాపార్తా వివృతనయనా ప్రేయసః కల్య వార్తాం ।
వ్యాఖ్యాతారం నియమసమయప్రాప్త హర్షానుకూలం
సాంద్రాక్షీత్తంజలధరమధోచింతయామాసచైవం ॥ 10 ॥

తాత్పర్యము :

శ్రీపరదేవతా ధ్యానముచే, భర్తృవియోగమువలనఁ గలిగిన మనస్తాపము కొంతచల్లారినదైనప్పటికి, నావిరహదుఃఖంబమితంబగుట వలనను, మేఘుఁడా సన్నంబగుటవలనను, (వర్ష ఋతువువచ్చెననుట) వృద్ధినొంది నహృదయ తాపముగలదై, తన భర్త కుశల వార్తఁజెప్పుచున్న మేఘునిఁజూచి దేవీ ధ్యానము వలనఁగలిగిన సుఖముగ నెంచుచు నీప్రకారము చింతించెను.

శ్లో॥ నేదంనిద్రాజనిత వికృతిర్లోచ నోత్ఫల్ల తాయా
న్నాయంకశ్చిజ్జన ఇతిమతిర్దుర్గమంఖల్వాగారం।
మాయాసారాన్మ దనవశగః కోపిసంప్రాప్త ఇత్య
వ్యస్థానేయత్సుతవది హమాంప్రేక్ష తేప్రశ్రయేణ ॥ 11 ॥

తాత్పర్యము:

ఆగదికిటికీలోనుండి వర్తమానముఁ జెప్పు మొదలు పెట్టిన మేఘునిఁజూచి యెవఁడోయని ఆశ్చర్యపడుచు నిట్లని చింతించె. నేను కన్నులు తెఱచి చూచుచునే యుంటిని గాన నిది స్వప్నము గాదుకదా. మఱియు నీగృహము దుర్గమంబగుటవలన చోరాదులిందుఁ జార లేరు. ఇక నెవఁడో మదాంధుఁడై నన్ను కామించి మాయాబలిమిచే నిచ్చటఁ జేరియుండుననుకొనుటయు పొసగదు. ఏలయన నాయందు మిక్కిలి యడఁకువ గలవాఁడై కుమారునివలె నన్ను సవిస్రంభంబుగఁ జూచుచున్నాడు.

శ్లో॥ మద్ధ్యా తాయాంభువన సదనప్రాంచి తాయాం శివాయాం
సానుక్రోశాత్మ నిభువి పరంకస్యకిందుర్ల భంస్యాత్।
దృష్టేపుణ్యాత్సుర వరత రౌకోనయాతీప్సితంత
ధ్భ్రాత్రానీతః ప్రభవతుచర స్స్వోక్తి సంజీవితాశః ॥ 12 ॥

తాత్పర్యము :

నేనుపాసించుచున్న సకలలోకసంచారిణియైన పరదేవత దయార్ద్రచిత్త గావున నెవరికి నేది దుర్లభంబు గాదు. ఆమెయనుకంపమునకు పాత్రులగు వారికి సర్వమును సాధ్యమనుట. పుణ్యవశమున కల్పవృక్షము నాశ్రయింపగలిగిన వారికోరికలు సాఫల్యముఁ జెందకుండునా. కావున నన్ను తనమాటలచే నోదార్చుచున్న వీడు నాభర్త చేఁబంపఁబడిన దూతయయి యుండవలెను.

శ్లో॥ నేతుర్దూతో యదికి ముపరిస్యాదితి ప్రాప్త ధైర్యా
తద్వాగ్వృత్తి శ్రవణ విముఖీచింతయంతీపరాంతాం।
సఖ్యాక్లిప్తే విమలశయనే నిక్షిపంతీశరీరం
చింతాజా తాంబక సలిల సంపూర్ణకర్ణాధిశిశ్యే ॥ 13 ॥

తాత్పర్యము :

వినయనమ్రత్వాది గుణములచే నొప్పుచున్న వీడు, తనభర్తచే పంపబడిన వాడౌనని నిశ్చయించినది. గనుకనే ధైర్యము తెచ్చుకొని, యా మేఘుడు చెప్పబోవుచున్న వార్తనువిన నొల్లకయే, ఆ పరదేవతను మనమున ధ్యానింపదొడగినదయ్యెను. పిమ్మట భర్తృస్మరణము వలన గలిగిన దుఃఖముచే వివశురాలై కన్నీళ్లు నించునాయక్షకాంత, తన చెలికత్తియచె నమర్పబడిన పక్కయందు పరుండెను. అట్లు వెల్లకిల పరుండుటవల నామెకన్నీళ్లు ధారలు గట్టి చెవులవరకు ప్రవహించెనని తాత్పర్యము.

శ్లో॥ శయ్యాతస్యానయన సలిలోద్గార సంసిచ్యమానా
ప్యేతద్గాత్ర ప్రభవ పృధుసంతాపజాశ్యాన భావా ।
కందర్పేణవ్యపగ తద యోత్సృష్ట బాణౌఘతాప
శ్రీసంవృద్ధిం వ్యరచయది వక్లేశమస్యాశ్చ కార ॥ 14 ॥

తాత్పర్యము :

అప్పుడామె పరుండియున్న పక్క, కన్నీళ్లచేఁదడిసినదైనప్పటికి, నామెశరీరమందలి వేడిమిచేత మిగుల నుష్ణముగలదయ్యెను. ఆయుష్ణము తాపోపశమనంబునకై పుష్పవల్ల వాదులచే గల్పింపబడిన శయ్యయందు గల్గుటవలన, క్రౌర్యము వహించిన పుష్పబాణుని తీవ్రబాణముల యొక్క ప్రతాపాగ్నిచేత నగునట్లతిశయమగు తాపము నొనరించెను.

శ్లో ॥ సఖ్యాపీఠం తదుచిత తమంసమ్యగానీయమోదా
ద్వత్సాత్రైవోపవిశశశివన్మండలే దర్పణస్య ।
ఇత్యాభాష్య ప్రియతమకథా కర్ణ నాలోలచిత్తా
పశ్యంతీతంసుతమివతదావ్యా జహారప్రియోక్తిం ॥ 15 ॥

తాత్పర్యము:

తరణ పురుషుని యాకారము ధరించిన నా మేఘునికి నర్హమగు నొక యాసనమును తన చెలికత్తెచేఁదెప్పించి, యాయక్షి, తన ప్రియుని కుశలవార్త వీనివలన వినఁగలుగుదుఁగదాయని సంతోషించుచు, నోయీ ఒక చిన్న యద్దమందుఁ బ్రతిఫలించుచున్న చంద్రునివలె నీపీటమీద గూర్చుండుమా, యని పలికి, తనకత్యంత ప్రియుఁడైన యాయక్షుని వృత్తాంతముఁదెలిసికొన నాతురతఁ జెందుచున్న మనస్సుగలదై,

యేదోయొక ప్రియమగు వర్తమానముఁ జెప్పవచ్చుచున్న కుమారునిఁ జూచుతల్లివలె సవిస్రంభంబుగను, సానునయంబుగను మేఘునివంకఁ జూచుచు, నిట్లు ప్రేమతో బలికెను.

శ్లో॥ ప్రాగేతస్మాత్సమయత ఇతంప్రాణనాథస్య భవ్యం
శ్రుత్వాతీవ ప్రగత విలసజ్జీవితప్రత్యయాస్మి।
ప్రాణేశ స్యప్రమద చరితా ఖ్యానదానాదిదానీ
మన్నె నేవవ్యపగతశుచంకర్తు మర్హస్యజస్రం ॥ 16 ॥

తాత్పర్యము :

ఇంతకుముందు అనఁగా నీవర్తమానము వినుటకుపూర్వము, నీచేఁజెప్పఁబడిన నాప్రియుని కుశలవార్తను వినినతోడనే, మరల నాబ్రదుకునందాసగలదాననైతిని. ఏదైన నొక మహావ్యాధిచేఁ బీడింపఁబడుచు బ్రాణములయందాసవదిలిన వారొక మహౌషధము సేవించుటవలన నాబాధ నుండి తొలఁగింపఁబడినవారై మరల జీవితమందు నమ్మకము గలవారగుదురు. అట్లే ప్రియుని శుభవర్తమానమీమెకు మహౌషధ మయ్యెనని తాత్పర్యము. కావున నింక నాభర్త యొక్క కుశలవార్తా వివరణమువలన రోగికి పథ్యాహారముల నొసంగి జవసత్వాదుల గల్గించిన రీతిగా, నాదుఃఖభరముచేఁ గలిగిన దౌర్బల్యమును పోఁగొట్టి నాకు సంతోషాతిశయమొనగూర్పఁ దగియున్నాడవు.

శ్లో॥ నేతుర్మేతేప్రియసచివతా ప్రాక్కథం కారమాసీ
త్తచ్చేత్తస్యాఽవిదితమపితే వృత్తమిత్యవమన్యే।
తస్మాచ్చంద్రస్స్వకరసుధయానాస రార్తాం చకోరీం
ప్రేమ్ణె వేమాంరమణ కథయా నేతుమర్హస్య తాపం ॥ 17 ॥

తాత్పర్యము :

నా ప్రాణనాయకునికిని నీకు నిదివరలో నిట్టి సాంగత్యమెట్లు గలిగినది. నాభర్తకు ప్రియమైన స్నేహితుఁడవైన పక్షమున వానివృత్తాంతమంతయు నీకు బాగుగందెలిసియే యుండును. అందువలన నీవు, చంద్రుఁడు, పగలంతయు తననెడబాయుటచే బాధ నొందుచున్న చకోరాంగనను, తనకిరణామృతము నిచ్చి పోషించినటులనే నాకు నీవు నాప్రియుని వృత్తాంతమును జెప్పి నా తాపమును పోగొట్టుటకు బాగుగ తగియుందువు. చంద్రుఁడమృతకరుఁడగుటచే పగటియందు మాత్రమే బాధనొందు చకోరాంగనలకు

తనకరంబుల నాహారంబుగ నిచ్చిపోచినట్లు నీవును రేయింబవళ్లు వియోగ తాపముచేఁ బరితపించుచున్న నన్ను నీవు సమృతకరుండవగుటచే (ఉదకముగల్పించువాడు) ప్రియుని వృత్తాంతకధనముచే నా తాపోపశమనంబుఁ జేయనర్హుఁడవని తాత్పర్యము.

శ్లో॥ స్యాచ్చేత్త ధ్యేతరవచన తా తెహితాశః ప్రియోమే
తత్త ద్వృత్తంరహసిజనితఁకింవ దేత్రత్య యేన।
తస్మాత్తస్యస్థితిమవిరతం సాధుజానాసిసాధో
నిశ్శఁకంమేవద వివిధమప్యద్యత త్రీతిదంస్యాత్॥ 18

తాత్పర్యము:

నీవు అబద్ధములాడువాఁడవైనచో రహస్యమైన యా యావృత్తాంతమును, నా హితమును గోరు భర్త నీకెట్లు నమ్మకముతోఁ జెప్పియుండును. కనుక నీవతని యధార్ధమగు వృత్తాంతమునంతను సాకల్యముగ నెఱిగియుందువు. ఓయోగ్యుఁడా నాప్రియుని నడవడి నాకు సంతోషముఁ జేయునదైనను కాకున్నను సంశయింపక యావత్తు చెప్పుము. అది యెట్టిదియైనను నాకీ సమయంబున సంతోషమునే జేయునుగాని విరుద్ధముగా నేరదు.

శ్లో॥ నష్టంహ్యస్మే శ్రవణ పదవీ సంప్రవిష్టంనిషేవ్య
ప్రాణాన్ధర్తుంరమణ చరితం సాధుపీయూషమద్య।
తస్మాత్పత్యుర్విరహవిధుతం జీవితంసాంప్రతం తే
కర్తుంయుక్తం స్థిరపరిచితం సాంప్రతంయద్వశంతే॥ 19॥

తాత్పర్యము :

నా మనస్సు భర్తృవియోగమువలనఁజెడిపోయినది. కాని నేనిప్పుడు వానివృత్తాంతమనెడి యమృతపానముఁ జేసి బ్రదుకదలఁచుచున్నాను. అట్లు చెడిన నామనము నీయందధీనంబయ్యెఁ గావున నంతపరిచయము గలదాని నుపేక్షింపఁజనదు. కావున నన్ను బ్రదికింపుము.

శ్లో। ఏవంతస్యాంమృదులవచసీత్యుక్త వత్యాంయువత్యాం
సౌహార్దాంచన్మతిధృతి తయాసంగతప్రశ్రయోసౌ।
భాస్వత్కి ష్టామివకుముదినీం సమ్మదంసంప్రణేతుం
చక్రెజై వాతృక ఇవతదాగాస్సుధామాధురీకాః॥ 20॥

తాత్పర్యము :

ఇట్లాయక్ష కాంత మృదువులగు వాక్కులతో నా మేఘునకు నమ్మకము పుట్టించుచు మాట్లాడగా, నా మేఘుఁడు వృద్ధినొందిన స్నేహమును మనోధైర్యమును గలవాఁడై యడఁకువగలిగి, పగలు సూర్యకాంతిచే వాడిపోయిన కలువతీగెను చంద్రుఁడు తనయమృతంపు కిరణములతో వికసింపఁజేసినట్లు, అమృతంపు తేటలను తనమాటలచే విరహార్తయై కృశించిన యామెకు సంతోషముఁజేయుచు నిట్లనియె.

శ్లో॥ యత్తే ప్రేయాన్మయి సదయయాగాత్త నూజత్వ భావం
దూరేతస్మిన్నపిచభవసి ప్రేమ ధూర్నిర్భరాత్మా ।
నూనంతస్మాదహముపగతో న్యాయతస్తాతభావం
పుత్రంమత్వా తవహృదయసంభాషణం నిర్విశంకా ॥ 21 ॥

తాత్పర్యము:

నీభర్తయగు యక్షునికి నాయందు పుత్ర ప్రేమగలిగినది ఆయన దూరమందున్నను, మద్విషయకమగు వానియభిప్రాయముఁ దెలిసికొనిన దానివలెనే నీవును నాయందు, పూర్ణమగు వాత్సల్యముఁ జూపించుచున్నావు. కనుక భార్యాభర్తలగు మీరిరువురు నాయందు సమానమగు పుత్ర వాత్సల్యముఁజూపుటవలన నాకుయక్షునియందుఁగలిగిన పితృభావము న్యాయముగనే యున్నది. అందుకని యాపుత్ర భావము స్థిరపఱుప, మనమున నెంతమాత్రము సంశయింపక నీ మనస్సులోని మాట చెప్పుము.

శ్లో ॥ జల్పంతంతంనిజచరణ యోస్సంపతంతంయదృచ్ఛా
నారాకారంవినయ భరితంసాపయోదంనిరీక్ష్య ।
ఉత్తిష్ఠంతీశయనతలతః ప్రేమపూర్ణాంతరాత్మా
పశ్యంతీతందినకరకరస్ఫారనీ రేజనేత్రా ॥ 22 ॥

తాత్పర్యము :

ఇట్లు చెప్పుచు నా మేఘుఁడామె పాదముల మీదఁబడి వినయముతో నామెకు నమస్కరించెను. ఇచ్ఛాధీనమగు, స్వరూపముఁ గలవాఁడు నుదకరూపుఁడునైన యా మేఘునిఁ జూచి తానుపడుకొనియున్న శయ్య నుండి లేచినదై, పరిపూర్ణముగు ప్రేమగలదగుచు, సూర్యకిరణముల తాకుచే బాగుగ వికసించిన తమ్మి రేకులవలె

ప్రకాశించుచున్న నేత్రములతో వానిని జూచెను.

శ్లో॥ దాక్షిణ్యంహిప్రవిదితగుణః పూరుషాణామజస్రం
మాకు ప్యేయంత్వద్ధృతకథ నాత్రప్రత్యయాన్మామకీనె ।
సల్లా పేత్వంగళిత విశయస్సత్యమేవానుయాత
స్తస్యావ స్థాంకథయసకలాంవంచనీయాస్మినాస్మి ॥ 23 ॥

తాత్పర్యము:

పురుషులకు దక్షిణ నాయకత్వము–అనగా నుదార స్వభావము వహించుట మిగుల ప్రశంసనీయము. అందువలన నీవు నేనేమియనుకొందునోయని సంశయింపక యథార్థముగనే యతని వృత్తాంతమును, నన్ను మోసపుచ్చక చెప్పుము.

శ్లో॥ తత్సౌహార్ద ప్రవిమలమనాజీవితేశస్యవార్తాం
శంసేదానీమితరవనితా సంగరూపాంచ కామం ।
అస్మచ్చేతస్సమమఖిలతో వ్యక్తిభేదేపికీదృ
గ్వాస్యాత్తస్యాభిలషితమిదం సాధుపీయూష మేవ ॥ 24 ॥

తాత్పర్యము:

అతని స్నేహము చేత నిర్మలమైన మనస్సుగలవాఁడవు గనుక, నన్యస్త్రీ సంగరూపమైనను సరె యతని వృత్తాంతమును యధేచ్ఛగాఁ జెప్పఁగలిగి యుందువు. మేము రెండు రూపములు ధరించియుండినను ప్రతికార్యమందును మామనస్సొక్కటియె, అతఁడెట్టికోరిక కోరి చేసినను ఆపని నా ప్రస్తుతావస్థయందమృతతుల్యమేయగు గాని, కోపకారణంబుగా నేరదు.

శ్లో॥ వ్యాధిగ్రస్త ప్రకృతి వికల స్యౌషధిస్తిక్తరూపా
ప్యాదత్తేహిప్రకృతిమహితాసంహృతా శేషజాడ్యా ।
తస్మాదస్యప్రకృతి విరసంచాపి వృత్తంమనోజ్ఞం
తస్యస్యాదిత్య విరతమహంసాధువృత్తంహిమన్యే ॥ 25 ॥

తాత్పర్యము:

జాడ్యనివర్తన సామర్థ్యముగలయోషధివిశేషము సేవించునపుడు చేదుగానున్నను, రోగికి నారోగ్యమునుఁజేయు రీతి, స్వభావముగ యోగ్యమగు నాభర్త వృత్తాంతము

ప్రస్తుతమున నన్యాసంగాదులచే వినుటకు కఠినముగా నుండునదైనను, ఎట్టైననతనికి సుఖమునే కోరెడు నాకు నదివిన నింపుగనే యుండునుగాని కటువు గాదు.

శ్లో॥ లోకేవస్తూన్యపికతిచన స్వస్వభావేనచేతో
వైకల్యాపాదన పటుతరాణ్యప్యనేహప్రకృత్యా।
ఇష్టానిస్యుర్నగరలమసువ్యాధిసంగ్రస్త కాయ
స్యాస్తేకింవాతదవసర భూవై కృతాక్షేపదక్షం ॥ 26 ॥

తాత్పర్యము :

లోకమందు విషము ఎప్పుడును తనను సేవించిన వాని ప్రాణమును తీయు స్వభావము గలదైనను, ప్రాణాపాయసమయమున వ్యాధిపీడితుఁడగు వానిబాధ పోగొట్టి ప్రాణమిచ్చునట్లుగా, నాప్రియునినడవడి, మఱొకప్పుడు వినుటకు కష్టముగా నుండునదేయైనను, సమయమునుబట్టి యిష్టముగనే యుండును. సమయమనగా ఎట్టైన నతడు జీవించియుండిన చాలుననియు అతడు సుఖముగ నుండిన గాని తన ప్రాణములు దక్కవనియు తలంచుచున్న కాలమని తాత్పర్యము.

శ్లో॥ భర్తుర్మోదే ప్రభవతి యయామోద్య తెత్యక్త శంకం
సంకోచెసత్యుపగతనయంఖిద్య తేసాసతీహి।
ధర్మ జ్ఞాస్తే సుకృతచరితాః కామసక్తాశయానా
ముద్ధారార్థంకలుష జలధేస్సంవదం త్యేవసర్వే ॥ 27 ॥

తాత్పర్యము:

మన్మథపీడితులైన వారిని పాపసముద్రము నుండి రక్షించుటకే ఆనగా దుర్మార్గములఁజొరకుండునట్లు చేయుటకే, మనువు మొదలగు ధర్మజ్ఞులందఱు, భర్త సంతోషముఁజెంద సంతసించునదియు, దుఃఖము నొందిన తానును ఖిన్నయగు స్త్రీయే పతివ్రతనుగా నెన్నుచున్నారు. అనగా భర్త గుణదోషములను గణింపక, యతని సుఖముఃఖములు తనవిగా నెంచినదే పతివ్రత.

శ్లో॥ త్వంతంపశ్యేరవిరతమముం చేత్పు రాకీదృగాసీ
త్సంప్రత్యాస్తే కథమివ మనుప్రాణనాథోవనాంతే।
ఉక్త్వాతథ్యంరమణకుశలోదంత సంప్రాణితం మే

హృత్సం పుష్టంసమభిమతత ద్వార్తయాసంతనుష్వ ॥ 28 ॥

తాత్పర్యము:

నీవు నాభర్తను పలుమారులు చూచియుందువు. ఆయన యరణ్యమందు మునుపెట్టులుండెనో ఇప్పుడెటులున్నాడో చెప్పుము. అతని శుశలవార్తఁ జెప్పి నన్ను బ్రదికించినాడవు కాని యతనిస్థితినిగూడఁ జెప్పి బలముఁ గలదానిగఁ జేయుము.

శ్లో॥ ఏవంపృష్టః ప్రియవనితయాతస్య యక్షోత్తమస్య
ప్రత్యాహైనాంతరుణపురుషా కారదీప్రః పయోదః ।
సాభిజ్ఞానంగదితుముపచక్రామన క్రాంకధీర
స్త త్సౌరభ్యం మరుదివ పరం వర్ధయన్ ప్రత్యయర్ధిం ॥ 29 ॥

తాత్పర్యము:

ఆయక్షుని భార్యయిట్టులడుగగా మంచి యౌవనముచేఁ బ్రకాసించుచున్న యాకారము వహించిన యా మేఘుఁడు, సముద్రునివలె నతిగంభీరుఁడై యామెకు ప్రత్యుత్తర మొసగెను. అట్లా మేఘుఁడాయా గుర్తులను సరిగఁజెప్పుచు మాట్లాడుటవలన, వాయువు పుష్పములయందు నిమిడియుండు పరిమళమును మెల్ల మెల్లగ పరిసర దేశముల వ్యాపింపఁజేయునట్లు, ఆమె కామేఘుఁడు చెప్పిన కుశలవార్త వలన బొడమిన నమ్మకమంతకంతకు వృద్ధి నొందసాగెను.

శ్లో ॥ తత్కో దండె ప్రతి విలసతః సంశ్రితావక్ర భావే
శ్రౌతాచారంపరముపగతేనై తదాశ్చర్య పాత్రం ।
ఆత్మీయశ్రీ విహితకమలాక్షేపమప్యక్షియుగ్మం
నిత్యంపుష్ట ప్రచురకమలానంద మేవాతిభాతి ॥ 30 ॥

తాత్పర్యము:

ఆయక్షుని కనుబొమ్మలు కొంచెము వంకరలై చెవులవరకు నాక్రమించియున్నవి. అతని నయనయుగ్మము పద్మశోభను తిరస్కరించినదైనప్పటికి లక్ష్మికి నివాసస్థానమై యున్నది. ఇట్లు వీని సౌందర్యసంపదను వర్ణించుచున్నాడు.

శ్లో॥ స్వస్యోల్లాసంపరివిదధతః శీతభానోఃప్రమోదే
నీ తెపత్రే ఇవ విలసతో వక్త్రసంవ్యాజభాజః ।
సంమోదోద్యత్కుముదమణినాజ్ఞాతతత్త్వుప్త భాసా
భాతో నేత్రేవదనముకురెతస్యయక్షోత్తమస్య ॥ 31 ॥

తాత్పర్యము :

చంద్రకాంతిసోకినతోడనే పగలంతయు కాంతిహీనమై మూసుకొనియున్న కలువలు వికాసముఁ జెందుననుట లోకప్రసిద్ధము. లోకములో తమకెవరైన నుపకారమొనర్చిన వారికి తిరిగి కృతజ్ఞతాపూర్వకముగ నేదైన కానుక నొసఁగుదురు. ఇప్పుడీ యక్షుని నేత్రములెట్లున్నవనఁగా, వాని ముఖచంద్రుడు తనకు వికాసమునుఁ జేయగా, మిగుల సంతోషించినదై యొక కలువ వానికి తన కృతజ్ఞతఁజూపుటకై తనయొద్ద మఱేమియు లేకుండుటవలన రెండు రేకులను మాత్రము కానుకగ నర్పింప నిచ్ఛయించినదై వాని సమీపమున నుంచెనోయన్నట్లున్నవి. అనగా ముఖము చంద్రునివలెను, కన్నులు రెండు కలువ రేకులవలె నున్నవని తాత్పర్యము.

శ్లో॥ పర్జన్యోపాసనకృత మహాఖర్వదుర్వారగర్వ
స్త ద్వక్త్రేందుంస్థగయితుమనాః కోపిజీమూత నేతా ।
ఆగత్యైతత్పిహితుమబలస్తస్య పాశ్చాత్య దేశే
పిండీ భూతస్థిత ఇవ శిఖాబంధ ఇంద్రోపలాభః ॥ 32 ॥

తాత్పర్యము :

ఇంద్రోపాసన బలమున్నది గదా యని గర్వము చేత నల్లనిదగు మబ్బు అతనిముఖచందుని ఆవరింతమనివచ్చి, అట్లు చేయలేక వెనుక పడిపోయెనన్నట్లుగా, వీని వెనుక జుట్టుముడి నల్లగాఁ బ్రకాశించెను. ఎవడైన సామర్థ్యమెఱుగక గొప్ప వాని నొకని యోడింతమని వచ్చి చేతగాక వెనుక భాగమున పడుట ప్రసిద్ధము.

శ్లో॥ ముక్తాళీనాంనివసన తయాచారురేఖాస్పదత్వా
ద్బింబగ్రాహద్యుతిపద తయాధీర తారస్వరత్వాత్ ।
కంబుస్సామ్యందయితగళతః కించిదభ్యేతినూనం
నోసాకల్యంతత ఇవ పరంపాండిమాలక్ష్య తెత్ర ॥ 33 ॥

తాత్పర్యము :

"కరీంద్రజీమూత వరాహశంఖమత్స్యాహిశుక్త్యుద్భత వేణజాని" యనుటవలన శంఖమున ముత్యములుండుటయు, చక్కనిగీతలుండుటయును, నునుపుగానుండుటవలన వస్తువులు ప్రతిఫలించుటయు, గొప్పగా ధ్వని చేయుటయు శంఖమునకు స్వభావములు, యక్షుని కంఠమున ముక్తాహారములు గలుగుటవలనను, శుభచిహ్నములగు రేఖలుండుట వలనను లావణ్యముగల్గుటచే వస్తువుల ప్రతిబింబమును గ్రహించుచుండుటవలనను, గంభీరస్వరముగలదౌటవలననూ, శంఖమీతని కంఠముతో పోలవచ్చి సమర్థము గాకుండుటచే పరాభవము నొంది తెల్లబోయెనని తాత్పర్యము.

శ్లో॥ అంసావస్యశ్రుతిపరిచితీ మానసంచశ్రుతీతం
తన్వంతావప్రకటనమధోపశ్యతాం దేహభాజాం ।
నైజాద్వృత్తాద్వలయయుగళీ వృత్త తాంసం ప్రకృష్టాం
వ్యాతన్వానౌపరమలసతాం శ్రేష్ఠరూపౌ ప్రకోష్ఠౌ॥ 34 ॥

తాత్పర్యము :

ఆతని భుజాగ్రములు బలిసి కర్ణ పర్యంతము వ్యాపించినవి. ఎగుభుజములు గలుగుట మహాపురుషలక్షణము. వీనిమనస్సు ధర్మాసక్తమైనది, వీని ముంజేతులు వలయస్థానమున తమ నిజస్థితి నితరులకగుపఅపకయె తమనాశ్రయించిన కంకణములను, నిజవృత్తమువలన, అనగా తాముగుండ్రముగ నుండుటవలన కంకణముల గుండ్రతనమును వృద్ధి చేయుచున్నవి.

శో॥ పాణీ బాణాసనగుణ పరిస్పర్శనోద్యత్కిణాళీ
సంజాతాంగుళ్యధిక విభవౌ హల్లక స్పర్థిశోభౌ ।
దోషాజంభాసుర కరికరాక్లిప్త దోషౌ సశేషౌ
సాదృ శ్యేతావనుపమజయశ్రీప దేవ్యాప దేతౌ ॥ 35 ॥

తాత్పర్యము:

ధనురాకర్షణముచేత కాయలు కాచిన వైనను అతని కరతలములు వ్రేళ్ల కాంతిచే భాసిల్లుచు నెఱ్ఱ కలువలంబోలెను. కరములు ఐరావతము తొండమువలె బలిష్టములై యుండెననియు సుఖముగ, ననాయాసముగనే జయలక్ష్మిని పొందువాడనియు తాత్పర్యము,

శ్లో॥ ఊరూతస్యహ్రియమనయతాంమంజురంభాతరూణాం
శుండాదండస్యచసురపతెర్ద్విగ్గజై రావణస్య ।
నాసాచాం పేయకమపిముఖ వ్యాజపీయూష భానో
స్సక్తైర్వీక్షామధుపనిక రానశ్రమాన్సంవిధత్తె ॥ 36 ॥

తాత్పర్యము:

వానియూరువులు సుందరములగు నరటిచెట్లను, ఐరావతముయొక్క తొండమునుగూడ తిరస్కరించుచున్నవి. వాని నాసిక సంపంగివలె నున్నది. వీనిచూపులు తుమ్మెదలవలె నున్నవి. సంపంగి పువ్వు తుమ్మెదలకు విరోధమగుట వలన నీ రెండు నేక స్థలమున నుండుట యసంభవము. కాన నిచ్చట నెట్లుండెననగా ముఖమను చంద్రుడు తన యమృత ధారలచే సంపంగివలన తుమ్మెదలకు గలుగు బాధను తొలగించుచున్నాఁడని తాత్పర్యము.

శ్లో॥ హృద్దేశోఽస్యక్ష పితభృగుధర్మోఽపిజాతి ప్రసూన
శ్రీమాంజుల్యంహరతినితరాం తన్వితత్తాదృశౌచ ।
పాణీమౌర్వీనికషణకిణ ప్రోల్బణౌశోణిమానం
మాద్యత్పుష్పంధయపరివృతోత్ఫుల్లరక్తోత్పలస్య ॥ 37 ॥

తాత్పర్యము :

నీ పెనిమిటియొక్క వక్షస్థలము కొండచరియనుబోలి విశాలముగా నుండినను, మార్దవముచే జాజి పువ్వులను తిరస్కరించుచున్నది. హస్తములు నారి రాపిడివల్లనైన కాయలుగలవౌట చేత తుమ్మెదలతోఁగూడిన ఎఱ్ఱకలువలవలె ప్రకాశించుచున్నవి.

శ్లో ॥ ప్రోద్యన్ముక్తాంతరవిలసనౌ కుంభదేశావిభానాం
యానందృష్ట్వాప్రణయవశతశ్శశ్వదున్మీల్యచక్షుః ।
మందంమందంచిరతరమభిప్రేక్ష్య విశ్వాసవాతం
కుర్వన్దం తావళిపటమధోభంగరమ్యంతనోతి ॥ 38 ॥

తాత్పర్యము :

వియోగమున ప్రియురాలి యవయవ సాదృశ్యముగల వస్తువులఁజూచి వినోదించుట విరహులకు స్వభావము గాన, ఏనుగుల కుంభస్థలములను ముత్యాల

హారములతో గూడిన నీవక్షోజములు గాను, వానినడకను నీనడక గాను, తలంచి పరిశీలించి చూడ, నవినీయవయవములతోను విలాసములతోను బోల్పదగినవి కావని కాంబోలును పెదవివిఱిచి యనాదరమును జూపుచున్నాడు.

శ్లో॥ వల్లీర్వన్యారుచిర కుసుమస్తోమగుచ్ఛాభిరామా
యా తాయాత ప్రసవవిలసత్పుష్పలిట్పాళిరమ్యాః ।
హీరాంకూరస్ఫురణముకుళాశ్శశ్వదాలోక్యరాగీ
తీక్ష్ణ శ్వాసైర్జితకిసలయందూషితం దంతచేలమ్ ॥ 39 ॥

తాత్పర్యము :

మఱియు నాయక్షుండు వక్షోజములబోలు పూగుత్తులను, చూపులనుబోలు, మకరందమునకై పుష్పములపై వ్రాలు తుమ్మెదలను, నేత్రధావళ్యమును బోలు తెల్లని మొగ్గలను, గలిగియున్న నీశరీరమువంటి లతను జూచి ప్రేమచే నీవే గదాయని తలంచిన వాండై, అట్లు కాకపోవుటచే నాశాభంగము గలవాడై వేడినిట్టూర్పు విడుచుటచే కిసలయమును బోలు వాని యధరోష్ఠము వాడినదై మలినమయ్యెను.

శ్లో॥ కామాలోలాశయవనమృగీలోల నేత్రాంచలాం తాన్
పౌనఃపున్యప్రసృతవయసో వీక్ష్య నిష్పక్ష్మపాతం
వాతాధూతామృతధర దశాంకల్పయన్మీర్ష దేశ
స్యానీలా శ్మాలకకలనతశ్శ్వాసముష్ణం చకార ॥ 40 ॥

తాత్పర్యము:

మఱియు నాయకుడు, యౌవనముచే మదించియున్న లేళ్ల యొక్క చూపులను మాటిమాటికి రెప్పవేయక చూచి, నీ చూపులతో సమానముగాక పోవుటచే, వీనికి సాదృశ్యమైన లభించుట దుర్లభమాయెగదాయని శిరఃకంపము జేయుచు నిట్టూర్పు విడిచెను.

శ్లో॥ తత్రత్యా అప్యహ మవిరతం తస్యతత్త్రప్రవృత్తం
సంవీక్ష్యైషప్రకృతివిలసత్కాంతయావిప్రయుక్తః ।
తస్మాత్తస్యా అవయవచయస్యార్థ తాంనోవిజాన
న్ని శ్వాసాదీన్ ప్రకటయతిచే త్యేవముద్యద్వితర్కాః ॥ 41 ॥

తాత్పర్యము :

చిత్రకూటమున వియోగావస్థ ననుభవించుచున్న నీపెనిమిటి వ్యాపారములను మేమందఱము జూచి సుకుమారియగు తన ప్రియురాలి నెడబాసిన కతన నామె యవయవ సదృశ వస్తుదర్శనము చేతదన పరితాపము చూసుకొనఁదలచి అట్టివస్తువులనైన నెచ్చటను గానకుండుటచే పరితాపమధికమైన నిట్టూర్పుల విడుచుచున్నాడని తలచితిమి.

శ్లో హారభ్రంశాద్గురుతరమురస్తస్య ఘర్మాంశుదీప్త్యా
శేషాక్షిప్త ప్రచురమిహికాబిందు సందోహపాళేః ।
ప్రాపత్తస్యామరపదగిరేః సాహచర్యంసుపూర్ణం
స్వాభావేనశ్రియమపహరె త్తద్ధికింభూషణం స్యాత్ ॥ 42 ॥

తాత్పర్యము :

యక్షునివక్ష స్థలము ముత్యాలహారముతో శూన్యమగుటచే, సూర్యకిరణముల తాకున పోయిన మంచు బిందువులు గలుగుటచే తళతళలాడు మేరుపర్వతపు చరియతో సమానముగా నుండెను. భూషణమనగా తన సాహచర్యము వీడినపుడు నలంకృతమగు దాని శోభను హరించునట్టిదే కాని మఱొండు గాదు. కావున సహజ సౌందర్యముగల యీతని వక్షమున ముత్యాలహారము మేరుపర్వతము నావరించిన మంచుబిందువుల వరుసవలె నున్నది. అనగా సహజ సౌందర్యవంతుల ప్రకాశాప్రకాశములకు భూషణములు కారణములుగా లేవని తాత్పర్యము.

శ్లో॥ జ్ఞాతాజ్ఞాతక్రమవిగళితా కల్పజాలస్యతస్య
ఛాయాహీనంప్రియసఖ మభూత్తద్వపుస్సైకకాలే ।
చూతస్యాత్యాహితద పవనాభుగ్న శాలాటవస్య
ప్రుష్వాకీర్ణం తదపినముమోచాఁగ మాత్మీయశోభాం ॥ 43 ॥

తాత్పర్యము:

తెలిసినపుడు ఆనాస్థచేతను, తెలియనపుడు తెలియకుండుట చేతను, క్రమముగా శరీరమునుండి జారిన నగలుగల యాయక్షుని శరీరము పెద్ద గాలికి రాలిపోయిన కాయలుగల మామిడి చెట్టువలె నుండెను. గాని చిరు చెమటబట్టిన యతని శరీరమునకు స్వాభావిక శోభ యెంతమాత్రము తగ్గలేదు.

శ్లో॥ మ్లానంమ్లానంవళుల కుసుమంస్వీయసౌరభ్యలక్ష్మీ
మప్యాద త్తైతవ విరహతఃక్లిశ్యమానం చమాతిః ।
దేహంతస్యప్రకృతిసుభగం శుంభ తెదంభవృత్తేః
క్షీరంసంతప్త మపిమధురం సేవ్యతే సర్వలోకైః ॥ 44 ॥

తాత్పర్యము :

నీ విరహ తాపముచేత బాధితమైన యతని శరీరము కృశించినను శోభ తగ్గియుండలేదు. ఏలయన శాపనిహతుడైనను గర్వమును వదలక పరాంగనాసక్తుడై చరించుచుండిన, వాని నైజ కాంతి యాపాప సంసర్గమున క్షీణించును గాని, యెల్లపుడు నిన్నే తలచుచు నేకపత్నీవ్రతుడైన వాని శరీరము గాని జెందినను కాంతిహీనము గాదు. మఱియు లోకమున సౌందర్యవంతులు చిక్కినను, సహజకాంతి వీడరు. ఎట్లన పొగడపువ్వు వాడినను సహజ పరిమళము వీడదు. క్షీరములు తప్తములైన కొలది వాని మాధుర్యము హెచ్చును.

శ్లో ॥ తిష్ఠత్యేవంప్రియసుహృదయం కాయమాత్రేణతత్ర
త్వయ్యాయత్త ప్రణయగురుణా చాంతరంగేణనిత్యం ।
తస్మాచ్ఛాపావధిమధకధం కారమప్యత్రసోఢుం
ఘస్రాంతంవాఖలుకుముదినీ ప్రార్థ్వసిత్వంముదైవ ॥ 45 ॥

తాత్పర్యము :

నీ ప్రియుడు సహజ సౌందర్యము గలవాడైనను నీవియోగముచే కృశించి శరీరమాత్రుడై నీయందనురాగముచే ప్రాణముల నీయందునిలుపుకొనియున్నాడు. శాపాంతమున నిన్ను జూడగలుగుదునను నాశచేతనే జీవించియున్నాడని తాత్పర్యము. అందువలన నిప్పుడు నీ వెట్లయినను సంతోషముతో కలువతీవె చంద్రదర్శనమునకై సాయంకాలము యొక్క రాకకై వేచియుండునట్లు స్వల్ప కాలము విరహము సహించి శాపావధిని వేచియుండుము.

శ్లో॥ శూరంవీరంసదయహృదయం సౌదరీమందిరంతం
మన్యే తైస్తైస్స్ఫుటతమపదైరంబవిశ్వాసమేహి ।
ప్రాగేకాసీన్నుతమతికథాశ్రూయతాంసంప్రతీతః

కాలుష్యం తెసకలమపితద్ధ్వాంతమర్కాదివేయాత్ ॥ 46 ॥

తాత్పర్యము:

ఓతల్లి "పాణీ బాణాసన" "క్షపిత భృగుధర్మోపి" ఇత్యాది శ్లోకములు జెప్పబడిన, నీ పెనిమిటి శరీరాదిలక్షణముల చేత, శూరునిగను వీరునిగను, దయాశాలిగను, సహజ సౌందర్యవంతునిగను తెలిసికొని, నీ పెనిమిటి వృత్తాంతమును సాకల్యముగ జెప్పుటచే నన్ను వానిదూతగా నమ్ముము. (నీమనమున నా విషయమై మొదటగలిగిన సందియము పోగొట్టుకొమ్మనుట) ఓబుద్ధిమంతులారా యచ్చట జరిగిన యొక వృత్తాంతమును జెప్పెదను. అది నీభర్తృవిషయకమగు సందేహమును సూర్యోదయము చీకటినివలె నశింపజేయును.

శ్లో॥ స్వశ్రీసంహృత్యుదిత హృదయఃకశ్చిదభ్యేత్యనూనం
కర్తుంతీవ్రంతపఇతిమహాపుణ్య గణ్యాశ్రమాంతే ।
లక్ష్మీ నేత్రంశజరఘుమణీపాద విన్యాసపూతే
భూభృద్రత్నే సపదిచరతీతీంద్ర ఆశంకమానః ॥ 47 ॥

తాత్పర్యము:

ఈయక్షుని యింద్రియనిగ్రహము, ధీరోదాత్తత్వాదిగుణముల ప్రకటించునట్టియు, వీనిప్రభావాదికమును వెల్లడి జేయునట్టియు, ఈవృత్తాంతమును జెప్పి, యక్షుడనుకూల నాయకుడనియె యక్షకాంతకు తెలియజేసి విశ్వాసమును పుట్టించి యోదార్ప జూచుచున్నాడు. ఇంద్రుడితరులు తమ తపోమహిమచే తనయింద్రపదవి నాక్రమింతు రేమోయను భయము కలవాడగుట వలన, నీయక్షునిజూచి యెవడో తన సంపత్తును హరింపవలెనని ఘోరతపస్సు చేయుటకై, మహావిష్ణ్వవతారమేయగు శ్రీరాములవారి పాదస్పర్శనముచే పవిత్రమయినదై గొప్ప పుణ్యక్షేత్రములగు నాశ్రమములతో సుందరమైన యీ చిత్రకూటమునకు వచ్చియుండవచ్చునని వీనిని జూచి సందేహించినవాడాయెను.

శ్లో! గత్వాగారంనిజమమర రాట్సం విచింత్యాంతరాయం
తస్యాధాతుంనిరుపమకళా యోగ రూఢాభిధానాం ।
రంభాదిభ్యోఽ ప్యధికచతురాంనాక వేశ్యాంసురూపా
మేవంప్రాహప్రముదిత మతిం సంవితన్వంశ్చటూక్తైః ॥ 48 ॥

తాత్పర్యము :

అప్పుడా దేవేంద్రుడు తనగృహమునకుఁజని యక్షుని తపోమహిమచే తనపదవికి భంగము కలుగునని భయముచే యక్షుని తపోభంగము కావింపనెంచి, సౌందర్యవతియైనట్టియు, చాతుర్యమున రంభాదులను తలదన్నినట్టియు, సార్థక నామముగల సురూపయను దాని పిలిచి ప్రియవచనములచే దాని సంతోషపెట్టుచు ఈ ప్రకారముగా చెప్పెను.

శ్లో॥ యక్షఃకశ్చిచ్ఛిఖరిణి భరద్వాజపుణ్యాశ్రమాంతే
తీవ్రంతప్తుంయతతత ఇతి విజ్ఞాయతేఽలంమయాద్య।
త్వాంధృష్ట్వైవత్య జతినియతింనూన మేషత్వదీయా
శ్చేష్టాదృష్ట్వాయదివిధువిభావిద్రుతో వేందుకాంతః ॥ 49 ॥

తాత్పర్యము :

యక్షుడొకడు భరద్వాజాశ్రమమువద్ద తీవ్రమగు తపస్సు గావించుచున్నాడని నాకు తెలియుచున్నది. కానినిన్ను నీవిలాసముల జూచినతోడనే చంద్రకిరణ ప్రసారమువలన, ద్రవించు చంద్రకాంతమణులవలెనే వానిమనస్సు కఱిగిపోయి నియమమును విడుచును. అనగా రాయివలె నెంత కఠినహృదయుడయ్యును నీవిలాసములఁ జూచినతోడనే నీయందు లీనమైయుండుననుట. చంద్రకాంతమణులు చంద్రోదయమగుటతోడనే ద్రవించుజొచ్చుననుట లోక ప్రసిద్ధము.

శ్లో ॥ తస్మాచ్ఛంకావిరహితగతిశ్చిత్ర కూటాచలంతం
నానాపుష్పోత్కర సురభిళ ప్రాంతరం కాంత దేశం।
గత్వాయక్షంనిజగుణ గణాబద్ధచిత్తం విధేహి
ప్రాప్తేరోగేప్రశమనవిధేః ప్రాక్ ప్రతీకారఇష్టః ॥ 50 ॥

తాత్పర్యము :

ఆ హేతువువలన నీవనేకపుష్పవాసనలచే సుందరంబై యొప్పుచున్న చిత్రకూట పర్వతమున కరిగి, తపోనిష్ఠుడైన యాయక్షుని మనమును, నీవిలాసాదిగుణములచే లోబఱచుకొని తపోభంగము గావింపుము. శరీరమునకు వ్యాధిజనించునని తోచినపుడది సోకకమున్న, దాని నివృత్తికై ముందుగా జాగరూకత వహించుటయే శ్రేయస్కరముగదా!

శ్లో॥ ఇత్యుక్తాసాసురపతివచస్సీ ధుమత్త స్వభావా
స్వాంగాలంకారిత వివిధసద్భూషణాధ్యాసమంతాత్ ।
నానాకాంతి స్ఫురితకుసుమ శ్రేణికాసంచరంతీ
వల్లీ వాపక్షిధర వరంవజ్రిణా సంప్రదిష్టం ॥ 51 ॥

తాత్పర్యము :

ఇట్లు సురూప ఇంద్రుని చాటూక్తులను విని, రంభాదుల కన్న తనకు నెక్కువ గౌరము గలిగినందులకు మైమఱచి, తనకుగల చక్కదనము నినుమడింప వివిధములగు భూషణముల నలంకరించుకొని చిత్రవర్ణములగు పూగుత్తులచే నిండి, నడచుచున్న తీవెయోయన్నట్లు యింద్రుని పంపున చిత్రకూటము చేరెను.

శ్లో॥ యత్కూ టేషూత్కటకటక కంజో పలాంశూత్క రాణాం
సక్తే శ్శోణీకృతనిజరుచా వృష్ణ గోర్వాజి రాజౌ ।
దృష్ట్వాసం ప్రత్యహికుల కృతేర్ష్యగ్రజాతంచరంతం
హ్యైన్ద్రీ భూభృత్కటకనికటేశంక తేలోకజాతః ॥ 52 ॥

తాత్పర్యము :

ఆ చిత్రకూట పర్వతము యొక్క మధ్య భాగములయందు పద్మరాగమణులు విశేషముగా నున్నవి. ఈపద్మరాగముల యొక్క రక్తి మసూర్యుని గుఱ్ఱములను గూడ నెఱ్ఱని కాంతిగల వానిని గాఁజేయుచున్నది. ఆపర్వతపరిసరవర్తులగు వాగా పర్వతము యొక్క ఉపరి భాగమున నీయెఱ్ఱదనముఁ జూచి పొడుపుకొండపై యరుణోదయమని భ్రాంతి జెందుచున్నారు. దీనివలన నీపర్వత కూటములాకాశమువరకు వ్యాపించెననియు నిది రత్ననిలయమనియు స్ఫురించుచున్నది.

శ్లో ॥ యత్రత్కూటాగ్రాంచిత విహృతయస్సింధుబంధుంనిరీక్ష్య
ప్రేక్షం తేశ్రీ పతివిరహతో జాతతాపార్దితాయాః ।
భూకాంతాయావసనమివ సందీప్రనీలోపలాభం
ముక్తాపాళిగ్రధితముదయచ్ఛీకరోర్మి ప్రభూతం ॥ 53 ॥

తాత్పర్యము:

లోక మందు విరహ బాధితలైన స్త్రీలు తాప నివారణార్థము నల్లనిబట్టను

ముక్తాహారమును ధరించుట వాడుక. చిత్రకూటపర్వతమందు షికారుతిరుగు విలాసిజనులు సముద్రమును జూచి, తన భర్తయగు విష్ణుమూర్తి నెడబాసిన భూనాయిక, విరహ తాపమునపనయింప నల్లని బట్టను ముక్తాహారములను ధరించినట్టుగానుత్ప్రేక్షించుచున్నారు.

శ్లో॥ నావశ్చాపిద్రుతతరగతీస్సాగరస్యాంతరాళే
యా తాయాతక్రమవిధివశాత్సాధు తైమింగిలానాం ।
దర్పోద్రేకాదుపరిచరతాం కామమభ్యాశ భాజః
పోతానేవ ప్రతిపదమరంజానతేయత్రలోకాః ॥ 54 ॥

తాత్పర్యము :

మఱియు నా పర్వతముపై విహరించు వారు సముద్రమధ్యమున తిరుగుచున్న పెద్దయెడల, నొకానొకప్పుడు మదించి నీళ్ల పైభాగముననే కదలక యుండు తిమింగిలముల నెడి పెద్దచేపల సమీపమున జేరగాజూచి చిన్నపడవలనుగా తలంచుచున్నారు. ఇందువలన తిమింగిలములు దరిజేరుటకు వీలులేని పెద్దపొగయోడలవలెను, వానియందుండు వస్తువుల గైకొని దరిజేర్చుటకై వచ్చుచు బోవుచునుండెడి చిన్న పడవలవలె నీ నావలును వారికి గన్పట్టుచున్నవని తాత్పర్యము.

శ్లో॥ యత్రక్షోణీధరవరశిరస్యాస్థితాః కామిలోకా
స్తన్మధ్యస్థాచలతటభువస్సంశ్రితానక్రయోషాః ।
భూకాంతోరోజనివిరచితాస్సాధుశోభావిధానే
సాక్షాత్ క్లుప్తా ఇవమకరికాపత్రికాజానతేఽలం ॥ 55 ॥

తాత్పర్యము :

ఆపర్వతము నెక్కి విహరించెడి కాముకులు సముద్రమధ్యమందుండు పర్వతముల దరిజేరిన మొసళ్లను జూచి భూనాయికాగుచమందు ప్రత్యక్షముగ రచియింపబడిన మకరికాదిపత్రములవలె నూహించుచున్నారు.

శ్లో॥ శోణద్యోతస్థగితనికటప్రోల్లసద్విద్రుమాళీ
వల్లీ వ్రాతస్థగితసవిధాన్యన్యగోత్రాభృతోఽపి ।
ప్రోద్యత్కాశ్మీర జనిరజసారంజిత ప్రాంతపృథ్వీ
వక్షోజాతశ్రియమనుకలం సంస్మరం త్యేవకస్రా ॥ 56 ॥

తాత్పర్యము :

ఆ సముద్రమందుండు పగడపుతీగెలు చుట్టుకొనుటవలన రక్తిమగలిగిన ప్రత్యంత పర్వతముల జూచి, కుంకుమపూతచేరంజితమైన ప్రాంత భాగములుగల, భూనాయిక స్తనశోభను కాముకులు మాటిమాటికి తలంచుచున్నారు.

శ్లో॥ బుద్ధం స్వాంతే ప్రసవధనుషం మంజుమంజీర నాదై
ర్ధీర్ఘాపాంగైరచితనిగళాణన్ పశ్యతస్సాభిలాషం ।
తన్వానాసస్మి తసముదితైరంశుజాలై శ్శరీరాత్
ప్రాంతానం తాస్సితిమకలితా స్సందథానాసురూపా ॥ 57 ॥

తాత్పర్యము:

ఆసురూప తన పాదమందలి మంజీరాదుల రవముచే నచ్చటనుండువారి మనంబుల మన్మథోద్రేకము గల్గించుచు, విశాలమగు తనచూపులచే వారిని బంధించుచు, తన చిరునగవుయొక్క కాంతులచే సమీపభూములను ప్రకాశింపఁజేయుచు నా చిత్రకూటము జేరెను.

శ్లో॥ తత్తాంబూల ప్రసవ సురభి ప్రాప్త లజ్జాహివల్ల్యో
మంద స్పందానిలవిసరణచ్ఛద్మ నాప్రాక్ప్రరూఢాః ।
నిస్సోహోర్దంఖలుసుమన సస్తత్యజుస్తాశ్చ పాంథా
మోదాధానవ్యతికర ఫలాస్సోఢపీడాః పతన్తి ॥ 58 ॥

తాత్పర్యము:

ఆ చిత్రకూటమందలి తీవెలు మందానిలము వీచుటవలన పువ్వులను రాల్చుచున్నవి. ఇట్లు రాల్చుట యచ్చటికేతెంచిన సురూప యొక్క ముఖపరిమిళమును గాంచినవై యాతీవెలు తామంతకుపూర్వము వహించిన పుష్పములకిట్టి పరిమిళము లేకుండెగదాయని లజ్జించి వీనియందలి ప్రేమవీడి విడిచిపెట్టెనన్నట్లుగాను, ఈ పువ్వులును, తాము క్రింద రాలిపోవుట విరహులకుసంతోషకరముగాని నాబాధ సహింప సమర్థములయ్యె నన్నట్లును త్రేక్షింపబడియె లోకమున సమాన స్థితి నొందియుండిన వారిలో నొక రొక కాలమున నాధిక్యము వహించిన నితరులు వారియాధిక్యము నోర్వలేకయు స్వసామర్థ్యమున వారితో సమానులు గాకుండుట చేతను తమకంతకు బూర్వముగలుగు విభవాదులనుగూడ

పరిహరించుట ప్రసిద్ధమే. ఈసురూప పైన 51వ శ్లోకమున సంచరించుచున్న తీగెవలె నీపర్వతమును ప్రవేశించినట్లు వర్ణింపబడినది. కావున నచ్చట నున్న తీవెలీమెను ఈమె ముఖ పరిమిళ్ళమును గాంచి యట్టిశోభతమకు గల్గమిచే వాయువను మిషగల్పించుకొని తమకదివఅకు గలుగు పుష్పములను సైతము విడిచివేసినవి. ఈ సురూప యాప్రదేశము చేయునప్పటికీ మందమందముగా గాలి వీచుచున్నదనియు, నచ్చటవికసించిన పుష్పములతో గూడిన తీవెలుగల పొదరిండ్లున్నవనియు, నచ్చటపాంథులు తమశ్రమలనుడుపుకొందురనియు ముఖ్య తాత్పర్యము.

శ్లో॥ దూర్వాసోగ్రేసరమునివర స్వాంత సారస్వతేణ్ణి
ర్మంథానాద్రిప్రథితఘనతా స్త్వైర్విలాసైర్మనోజ్ఞైః ।
కేయం కాస్యాత్త్రిదశవిభునాకస్యవాధైర్యభంగం
కర్తుం కామాస్త్ర వితతిరమా ప్రేషితాయాతినూనమ్॥ 59 ॥

తాత్పర్యము :

తనవిలాసములచేత మునులయందతికఠినుఁడగు దూర్వాసునివంటి మునుల మనస్సును మందర పర్వతము సముద్రమునువలెనే కలఁత నొందించుచున్న యిది యెవతయయియుండు? మన్మథ బాణశోభగల యీ స్త్రీ ఇంద్రుని చేతనే మహానుభావుని మనస్సు కలఁత నొందించి ధైర్యభంగము చేయుటకుఁబంపఁబడెనోయన్నట్లు గావచ్చుచున్నది.

శ్లో॥ ఏవం ద్రష్టుష్వవహతమతిష్వంచితానల్ప మోదా
మత్వాతంహాస్వలలితవశం కామమాయేవదీప్రా ।
కాదంబిన్యామివవన భువి ప్రేక్ష్యమాణాసురూపా
విద్యుద్వల్లీ ప్రియసహచరీ వ్యానయత్కాలమల్పం ॥ 60 ॥

తాత్పర్యము:

ఆయాశ్రమమందలివారు అత్యంతాసక్తితోఁబైనఁ జెప్పిన రీతిగాననుకొనుచుఁ జూచుచుండగ వీరందఱు నన్నుఁ జూచి మోహాతురులై నన్ను బ్రశంసించుచున్నవారు. గనుక వీని నా విలాసముచే మోహింపఁజేయుదునని తలంచి మేఘపంక్తిలో మెఱుపు తీగవలెఁ బ్రకాశించుచు నాసురూపయక్కడఁ గాల క్షేపము చేసెను.

శ్లో॥ నిర్వేలోద్యచ్ఛు చిజలధి రాడ్భంగభంగాయమాన
ప్రోద్యల్లీలానిలయవపుషాపోషయంతీస్మి తేన ।
జ్యోత్స్నా హారాఃపతగవనితాస్స్వీయ సౌందర్యదృష్టే
ర్నిల్లోలాంతర్హృద్రయమపితంసాసురూపావివేద ॥ 61 ॥

తాత్పర్యము:

ఒడ్డు దాటిన శృంగార సముద్రమందలి తరంగములవలె మిక్కిలి వెలుగుచున్న విలాసములుగల వెన్నెలవంటి తనమందహాసము చేత నాడు చకోరములను దృప్తిపఱచునదై యాసురూపయట్టి తనచక్కఁదనమును జూచినప్పటికి తనయందాసక్తిలేనివానిగానే నీభర్తను దెలిసికొన్నది సుమా.

శ్లో॥ న్యూనధ్యానాంతరవశతయావర్తతేమామపశ్య
న్నా రాదద్యప్రకటమహమే వేత్యతంరంజయామి ।
పీతాంతర్ధానిరతమభితస్సంస్ఫురన్త్యాంసుధాంశో
ర్మూర్తైకోవానభవతిగత క్రౌర్యకశ్చంద్ర కాన్తః ॥ 62 ॥

తాత్పర్యము :

అటులు తనయందాసక్తి వానికి లేదని తెలిసియు సురూపయనుకొనుచున్నది. "యక్షుఁడు తాను పరధ్యానముచె నన్ను చూడలేదుగనుక నేనే దగ్గరకు వెళ్ళి మోహింపఁజేయుదును. చూచినయడల మోహింపకమానఁడు. ఎటులనఁగా, చంద్రకాంతి యేమియు నడ్డులేక ప్రకాశించుచుండగాఁజంద్రకాంతమనెడి రత్నము ద్రవింపక మానునా? వెన్నెలసన్నిధిఁ జంద్రకాంతమణివలె నాయదుట యతుఁడు మనసు కరగకుండునాయని తాత్పర్యము.

శ్లో ॥ సంచింత్యాత్మన్యుచిత నియమంతం సురూపావ లేపా
ద్గత్వాతస్యాన్తిక మమసృణ చ్ఛాయమాలక్ష్యశాఖం ।
తస్యాగారం విటపినమథో వీక్షమాణాస్మిత శ్రీ
సంస్పృష్టోద్యత్ప్రనవజరమాస్వాధర ప్యాజగామ ॥ 63 ॥

తాత్పర్యము :

ఆసురూప నీభర్త నియతుడైయున్నవాఁడని తెలిసియు గర్వముచే వాని

సమీపమునకు వెళ్ళి, కొంచెము కొమ్మలుగలది గనుకనే ఆట్టే నీడలేని (ఆతఁడుకూరుచున్న) చెట్టు క్రింద దలవంచుకుని చెట్టునకుఁబూలశోభవలెనే మందహాసము పెదవినిండగా నుండెను. అనగాఁజిరునవ్వుతో వృక్షము క్రింద నిలుచుండెను.

శ్లో॥ దృష్ట్వావిష్కృతకితవతాప్రీడితా గూఢహాసా
నమ్రాఘల్లల్లితరశనం స్పృష్టతత్పాదపద్మా ।
తద్దత్తాశీరభిముఖమథోసంస్థితాతత్పురస్తా
చూచేవాచంసరసకదళీ సత్ఫలస్పర్ధి సారాం ॥ 64 ॥

తాత్పర్యము :

అంతటను జూచి తాను కపట కావున సిగ్గుపడినదై, నవ్వునణచుకొని మొలనూలు ఘల్లుఘల్లుమనునట్టగా విలాసముతో వానిపాదములఁ బట్టుకొనెను. ఆతఁడాశీర్వచించెను. అంతనడకువతో 'పరిణతి సరసం కదళీ ఫలమ్మను' నీయమున నరటిపండువలె మధురమైన మాటలనిట్లనియె.

శ్లో॥ మాకుప్యేస్త్వం మయి సదయహృత్త్వమతః ప్రీతి వాక్యం
వ్యాహర్తుంమేర్హసిచపలతావంచితాహంబ్రవీమి ।
ఛాయాపూర్ణచ్ఛదపరివృతేషూన్నతేషుద్రుమేషు
ప్రాన్తేసత్సుత్యజసికిమితి గ్లానిభావో న తేకిం ॥ 65 ॥

తాత్పర్యము :

నా మీదకోపము చేయకు, దయాంతఃకరణముతో నాకు జవాబు చెప్పుము. నేను చపలచిత్తురాలనై యడుగుచున్నాను. ఏమనగా, ఇక్కడిదగ్గిరనే చాల యాకులు గలిగి నీడనిచ్చు చెట్టులుండఁగా వానిని విడిచితివి. నీకు నెండవలనీ శ్రమము లేదాయేమి?

శ్లో॥ ఆకారేణామరవరసుతో రాజరాజాత్మజః కిం
నో చేద్వీతాంకకహరిణ భృత్సాంగ పుష్పాంబకః కిం ।
త్వాం పశ్యంత్యా ఇతిభవతి ధీర్మేమహాత్మ న్వివస్వ
ద్యోతేనాలంగ్ల పిత ఇవ మే భాసికింతిష్ఠసీహ ॥ 66 ॥

తాత్పర్యము :

నిన్ను జూచిన మాత్రనే చక్కదనంబున జయంతుఁడో, నలకూబరుఁడో లేక కళంకము లేని చందమామయో సశరీరుడైన మన్మథుఁడో యనెడు బుద్ధిగలిగెడును. బాగుగ నెండగొట్టిన వాడువలె నుంటివి. ఇక్కడ నెందుకుంటివి?

శ్లో॥ శ్రీఖండాహోక్షతబల తయామందసంస్పందమానై
ర్వాతాంకూరైర్విచలితదళాగ్రేషుకుంజోదరేషు।
నీరంధ్రోద్యత్ప్రసవకశిపువ్యాస్తృతేషూపకంతే
కిం వాధత్సేసువిరళదళేసన్నివేశంద్రుమాంతే ॥ 67 ॥

తాత్పర్యము:

దక్షిణదిక్కునందుఁజందన వృక్షములయందు సర్పములుండు. అవి వాయుభక్షకములు గాన మందములైనవో యనునటులు, మంద మారుతము వీచుచుండఁగా బాగదట్టముగ నాకులచేవ్యాప్తములై పూలు రాలి సెజ్జలు మెత్తగానున్న పొదరింఢ్లు దగ్గిరనుండగా నందుండక యాకులు లేని చెట్టుకింద నేమనియున్నావు.

శ్లో॥ శ్రాంత్యోత్థాతుంయదిన నిపుణస్సంప్రతిత్వం విధేయాం
మత్వాపాణిం మమకరుణ యాసంగృహాణాశునిన్యే।
వల్లీ గేహం మృధుసురభిలంశీతవాత ప్రభూతం
భాస్వద్భానుప్రతతమవనీ జాతమాసేవసేకిం ॥ 68 ॥

తాత్పర్యము :

ఇపుడు నీకుఁగదలుటకు ఓపిక లేకపోయిన యెడల నన్ను విధేయురాలనుగ నెంచి నా చేయిపట్టుకొనుము. చల్లని గాలి పరిమళ్ళముగల యాలతాగృహమును వెంటనే చేర్చెదను. అంతే గాని, నీడలేక ఎండతోనున్న యీచెట్టు నేలయాశ్రయించెదవు? అనఁగా నెండలో నీ చెట్టు క్రింద నేలకూర్చుండెదవు?

శ్లో॥ సేవార్హాణామభిమతకరీత్యూచిరేధర్మవృద్ధా
స్తత్వంకోవాభవతు మహితప్రాభవో భవ్యమూర్తి ః।
తన్మత్సేవాంస్వబలవిహితాం సాధుసంగృహ్య కామం
ప్రాప్తశ్రీకాంరచయితుమలం పార్థయేఽనుగ్రహేణ ॥ 69 ॥

తాత్పర్యము:

పూజ్యుల సేవ మేలుచేయునదని పెద్దలు చెప్పుదురు. అందుకని నీవెవడవెనసరే, మంచిసామర్థ్యముగలవాఁడవు. మంగళమూర్తివి గనుక పూజ్యుడవు. గనుక నాశక్తి కొలది నేఁజేయుసేవనంగీకరించి యనుగ్రహము చేతనన్ను కృతార్థురాలినిగఁ జేయ వేడుచున్నాను.

శ్లో ॥ ప్రాప్తేకుంజాంతరమయిపరం పాదసంవాహనాది
వ్యాపారేణవ్యపగత పరిశ్రన్తిమూలం విధాతుం ।
తస్మాదస్మత్కరముపగృహాణాశునీత్వానికుంజం
విశ్రాన్తంత్వాం ప్రణయిహృదయం సంవిధాస్యేభవంతం ॥ 70 ॥

తాత్పర్యము:

ఓయియక్షుఁడా నీవు పొదలోనికి వచ్చితివా. నీ పాదములొత్తి యుపచారములు చేసి నీ యాసము పోఁగొట్టెదను. గనుక నా చెయి పట్టుకుని లేచిరమ్ము. పొదరింటినిఁ జేర్చి నిన్ను సుఖపెట్టి స్నేహమతిశయించునట్టు చేసెదను.

శ్లో॥ ఏవంవక్త్ర్యామసుర విభునా ప్రేషితాయాంయువత్యాం
తత్తచ్చిహ్నై స్స్వవశమనిశం నేతు కామేతిమత్వా ।
శాప ప్రాప్తవ్యథిత హృదయస్సంస్మరంస్త్వామజస్రం
ప్రత్యూచేతాం యతనరచితస్మేరతాకాంతవక్త్రః ॥ 71 ॥

తాత్పర్యము:

ఇంద్రుఁడుపంపిన సురూపయిలాగుననఁగ నాయక్షుడు, తనను స్వాధీనము చేసికోవలెనని తలఁచినదని యాయా చేష్టలచేఁదెలిసికొని శాపపీడితహృదయుఁడె నిన్ను దలఁచి తలఁచి తెచ్చిపెట్టికొనిన నవ్వుచేనొప్పిన ముఖముగలవాడై దానికిఁ బ్రత్యుత్తరమిచ్చెను.

శ్లో ॥ ధన్యాసిత్వం పరహితకృతి ప్రెప్సయా భవ్యరూపే
దృష్టా ఏవప్రకృతిమధురాస్సాధుకుంజాస్సుగుంజాః ।
స్వస్థేచిత్తేగుణముపనయంత్యుజ్జ్వలం ప్రజ్వలంతం
నో చేద్వ్యర్థానిహిహతరయం రమ్య వస్తూనిలోకే ॥ 72 ॥

తాత్పర్యము:

ఇతరులకుపకారము చేయవలెనని బుద్ధిగలుగుటచే నీవు కృతార్ధురాలవే యోచక్కనిదానా! నేనును స్వభావసుందరములై చక్కనితీగెలచే వ్యాప్తములైన పొదరిండ్లను బాగ చూచినవాడనే లోకమందు రమ్యపదార్థములు మనస్సుసుఖముగానున్న వానికి శృంగారప్రకాశమును చేయును గాని సుఖస్థితి లేనివానికిఁ జేయలేక వ్యర్థములగును.

శ్లో॥ త్వచ్ఛందోమేసపది విదితశ్చేష్టయా సాధు చేదం
వ్యాప్తేగంధే సురభికుసుమంగోచరం నాపిలోకే ।
నోజానీతే వసతి నికటే స్త్రీతికోవారసజ్ఞ
స్సోఽహంప్రేయోజనవిరహత స్సంహతాత్మానితాంతం ॥ 73 ॥

తాత్పర్యము:

చేష్టలచే నీయభిప్రాయము తెలిసినదిలే. వాసనకొట్టుచుండగఁబుష్పము తెలియకుండునా? దగ్గిరనుండగ ఏమాత్రము తెలివిగలవాడైనను తెలిసికొనలేడా? నేనుకూడ నట్టి తెలివిగలవాడనే అయితే ఇపుడు భార్యను నెడబాసినవాడనుగనుక బుద్ధిదగ్గిర లేకుండనున్నాను. అంతే.

శ్లో॥ చేష్టాయాస్తాస్సముపరచితా యత్నతో మత్ప్రియాయా
శ్చేష్టాగంధంస్స్పృశతినమనాక్ తావకం రూపమేవం ।
స్వర్గంగాయాః పయసి విరహద్రాజహంసస్యకుల్యా
సిత్వం యాహి ద్రుతతరమితో యాహి కుజాంతరంతత్॥ 74 ॥

తాత్పర్యము:

నీవు మహా ప్రయత్నముతో చేసిన శృంగార చేష్టాదులు నాప్రియురాలి విలాసములో నల్పాంశమునకైన సరిరావు. నీ విలాసములకంటే ప్రియురాలి విలాసములే యెక్కువైనవి. నీచక్కదఁనమును నా ప్రియురాలి చక్కఁదనమునకుఁబోలదు. గంగానదిలో విహరించు రాజహంసకుఁజిన్నకాలవవంటిదానవు. గనుక వెంటనే యిక్కడనుండి వెళ్ళిపో, ఆపొదరింటికిఁగావలసియుంటే నీవేవెళ్ళిపో.

శ్లో॥ ఇత్యు క్తైవత్రపితహృదయాపద్మినీ వేందుపాదై
స్సంస్పృష్టాసాసమనదదితి స్విన్నవక్త్రాంబుజన్మా ।
నైవం వాచ్యంసరసరసికాస్స్వస్త్రియోఽప్యన్య కాంతా
మాలంబంతేఽమిత సుఖభర ప్రేప్సయాకుత్సితాఃకిం ॥ 75 ॥

తాత్పర్యము:

ఇటు చెప్పఁగానే యాసురూపవెన్నెలతాకిన తామరతీగవలె కాంతిహీనయై సిగ్గుపడి ముఖముమీద చెమట పుట్టి, యిట్లనియె. ఓయి సరసుఁడా, నీవిట్లు అనవచ్చునా! లోకములో సరసులైన వారు తమ భార్యలతో విహరించువారైనను సుఖచమత్కారాదుల పరీక్షకై పరస్త్రీలను గూడ రమించుచుందురు. అట్టివారందఱు తక్కువవారాయేమి? (అందుకని నన్ను గ్రహింపవచ్చుగాని భార్యనుతలఁచి విడిచిపెట్టకుసుమాయని తనకు లోఁబరచుకొను విధమునచెప్పెను.)

శ్లో॥ సాధ్వీనామేతరకరపరిస్వీకృతిర్నిందనీయా
రాజర్షీణామపిచవిహిత స్సాధు దాక్షిణ్యభావః ।
ఇత్యాదీస్స్వశ్రుతికటుశిరస్సంపదస్తీం సుదంతీ
మంతస్తాపోఽప్యగదదితితాం సంశ్రయన్ధర్మమార్గం ॥ 76 ॥

తాత్పర్యము:

ఇల్లాండ్రకు నితరసంగము కూడదు. (గాని మా కేమి) రాజులు మొదలగు వారుదక్షిణ నాయకులున్నారుగదా. అనగా "తుల్యో నేకత్రదక్షిణ" యనున్యాయము ననుసరించి, అనేక స్త్రీసంగతి తగునుగదాయని తాత్పర్యము.

శ్లో॥ విశ్వామిత్రోఽపిన సమభవం వైథసస్పర్థిభావ
శ్శక్తేః పుత్రోఽపినసమభవం ధర్మశాస్త్ర ప్రణేతా ।
నాహంభూభృజ్జనిసహచరో దారుకారణ్య చారీ
నాహంసాధువ్రత నియమినా మంతరేయక్ష కీటః ॥ 77 ॥

తాత్పర్యము:

వసిష్టునంతవానితోఁ బోరిన విశ్వామిత్రుఁడ గాను. ధర్మశాస్త్రకర్తయగు పరాశరుడగాను. దారుకారణ్యమున మునిస్త్రీలతో గూడిన శివుడనుగాను. ఇంక

తపోధనులగు మునులలో నొకడను గాను. చాలతక్కువవాఁడయిన యక్షుడను. (నీవు చెప్పిన దాక్షిణ్యాదులు వారివారికిఁగాని పరస్పరానురాగయుక్తులగు మా దంపతుల విషయమంట్లు గాదని తాత్పర్యము)

శ్లో॥ నేత్రేబాష్పప్రతతివితతేనీరజాతోపమానీ
నాసాక్లిన్నా మలినజలతశ్చంప కేనా తథర్మా ।
మాంసాత్మో రోభవయుగ మపిస్వర్ణకుంభోపమానం
మూఢానామేవ మితికిమితి జ్ఞాతతత్వాత్మకానాం ॥ 78 ॥

తాత్పర్యము:

లోకమందు తెలివితక్కువవారు కన్నీళ్లు కార్చు నేత్రములను పద్మసమములని, పడిసెముచే మలినమయినముక్కును సంపంగికీడని మాంసపుముద్దలయిన స్తనముల బంగారుకుండలని యనుకొంచు వర్ణింతురుగాని యధార్థ వేత్తలటులు పిచ్చిభ్రమపడుదురా?

శ్లో॥ ఏతాదృక్స్యాత్సపదిత వహృన్ని శ్చయస్స్వప్రియాయా
విశ్లేషణ ప్రకృతి రహితో లక్ష్యసే కింనిమిత్తం ।
నైవం వాచ్యం శ్రుతిషువిహితాస్స్వప్రియా నిత్యసక్తిః
కిం వా వాచాబహులతమయాగచ్ఛయాదృచ్ఛికేహం ॥ 79 ॥

తాత్పర్యము:

అంతతత్వవేత్తవయినచోనిట్లు ప్రియురాలి వియోగముచేత మతిలేని వాఁడవెట్లయితివని నన్నా క్షేపింపకుము. శాస్త్రమందు ననురాగము తన భార్యయందే యుండవలయునని యున్నది. ఊరక అధికసంభాషణముతో నేమిప్రయోజనము నీకుతోచినట్లు వెళ్ళిపొమ్ము.

శ్లో॥ ఏవంవక్తర్యను దితిరసే ధీరతా క్రాంతచిత్తే
భృంగీ వాంచత్కనక కుసుమా మోదతః క్లిశ్యమానా ।
లజ్జాతాం తాతదుదితవచ శ్రావణా త్సాన్యగాదీ
త్కా మోచ్ఛేదః కువలయదృశాంపంచతావంచక స్యాత్ ॥ 80 ॥

తాత్పర్యము:

ధీరుఁడై దానియందనురాగము లేనివాడై యిట్లు చెప్పఁగా నాసురూపవికసించిన సంపంగిపూవాసనవలన నాడు తుమ్మెదవలె బాధపడినదై వాడిపోయి యంతియకాక వానిమాటల విన్నందున సిగ్గుపడినదైయును నింకచూతమను న్యాయమున నేమోయనుచున్నది. ఏలయనగా స్త్రీలకు దమకామవిషయమైన పరాభవముచావుకంటే నెక్కువ యగునుగదా!

శ్లో॥ నాహం కన్యాసురగురువధూర్నాప్యహల్యావతారా
నానా వేద ప్రథిత సవనోద్భూతధ ర్మైక లభ్యా ।
స్వీకర్తుర్నోగురుతరకలం కార్జనై కాభిలాషా
రంభాదిభ్యోఽ ప్యధినుతగుణావజ్రిణానిర్జరీణాం ॥ 81 ॥

తాత్పర్యము:

పరాశరసంగతయగు సత్యవతియను గన్యను కాను చంద్రస్వీకృతయగు గురు భార్యను గాను ఇంద్రగృహీతయగు గౌతమభార్య యహల్యను గాను వాలిగృహీత తారనుగాను వారివలె ప్రత్యవాయముకల్పించుదానగాను శాస్త్రోక్తవిధిగా యజ్ఞములఁజేసిన పుణ్యమున లభింపఁదగినదాన. అందువలన నన్ను గహించిన వానికిఁ ఈ బాపము సంపాదించుదానకాను అట్టి దేవతా స్త్రీలలోనల్పురాలను గాను రంభ మొదలైన వారందఱిలోను దేవేంద్రుండు నన్నే యెక్కువగా మన్నించును.

శ్లో॥ పుణ్యాల్లబ్ధాతవసమయతస్త్రావకాలోకలోలా
స్మారోద్వేగావదమీదమహంమయ్యసిక్లీ బబుద్ధిః
లోకేయోషిద్వరణహననంకింనజాసిపాపం
విశ్వామిత్ర ప్రభృతిమునయో మేనహాద్యాభికానో ॥ 82 ॥

తాత్పర్యము:

కాలవశమున నీ పుణ్యమున దొరకి నిన్ను జూచి చపలనై కామోద్రేకనయితిని. నీవుమాత్రము నన్ను కామింపక నపుంసక సమానుఁడవయితివి. లోకములో స్త్రీ కామమును దీర్పకున్న దోషమేకదా? అట్టిదోష నివారణమునకే విశ్వామిత్రాదులు మేనకాదులను గామించిన వారుకారా.

శ్లో॥ త్వంకింతేభ్యోఽపృథిక నియమీసాధు వేత్తాసికచ్చి
చ్ఛిష్టాచారః పరిచయపదంసర్వసాధుప్రజానాం ।
కామార్తాయాహృదయదళనం పాపమిత్యేవనో కిం
జ్ఞాతంధీమాన్ కలుషః లితః కింకరోషీ హతస్మాత్ ॥ 83 ॥

తాత్పర్యము:

వారికంటె నీవు నియమముగలవాఁడవును బాగ తెలిసినవాడవునా? పెద్దలయాచారము సత్పురుషులందఱికి నాచరింపతగినదే, ఈసంగతులన్ని తెలిసినవాఁడా, నేను కామార్తురాలనయినిన్ను కామించినపుడు నామనస్సును బాధించుట నీకు పాతకమని తెలియదా? ఇట్టి పాతికముతోఁగూడినవాఁడవై ఇపుడేమి చేయుదువు? ఈపాపమెట్టు తొలగుదువని తాత్పర్యము.

శ్లో ॥ లీలా సృష్టోజ్జ్వలసుమధనూన్ముక్త నారాచలక్ష్మీ
లక్ష్మప్రోద్యన్మధుర లలితాం తామువాచాథధీరః
ప్రత్యూహానాం ప్రమదసమయేఽప్యంతరం నిర్వికారం
యేషాంన స్యాద్భువికిమివతే ధీరగణ్యాని తాంతం ॥ 84 ॥

తాత్పర్యము:

ఇట్టిమాటలాడుచున్న సురూపశృంగార చేష్టలు మన్మథుఁడు విలాసముగ పూలవింటినుండి విడిచిన బాణములవలె నున్నప్పటికి వానికిలోబడని ధీరుడైన యక్షుఁడు తిరిగియిట్లనియె. (ఆధీరత్వమునకు నర్థాంతరన్యాసము) వికార కారణము లెక్కువయిన కొలది యేవారి యొక్క మనస్సు వికారము పొందునో వారు ధీరులగుదురా లోకమందని తాత్పర్యము.

శ్లో॥ అగ్నిష్టోమాది కృతికరణద్రవ్యవిక్రేయకాయ
స్ఫూర్తీనాంవో బహుజన సముచ్ఛిష్టదంతచ్ఛ దానాం ।
ఘోరేయుద్ధేతృణపదభినిర్ముక్త గాత్రోజ్జ్వలానాం
పాణ్యుత్పీడాద్గలపితపుషాంసంగమేనాల మేవ ॥ 85 ॥

తాత్పర్యము:

యాగాదుల వలననైన పుణ్యధనమున కమ్ముకొనిన శరీరశోభగలవారును

(వేశ్యలనుట). అట్టి కర్మకులనేకులచేత ననుభవింపఁబడినవారును (యుద్ధమందుఁ జచ్చిన వారికి దేవతా స్త్రీ సంభోగమను న్యాయమున) భయంకరయుద్ధముల యందుఁ జచ్చినవారందఱచేత లాగబడినవారును ఇట్టివారు మీరు. మీ సంభోగము అసహ్యకరమై నిష్ప్రయోజనము సుమా.

శ్లో ॥ లోకేనానాజనకృతపరిష్వంగ సందూషితానాం
సంగంసంతఃఖలుసమగదం స్తుంరసాభాసమూలం ।
తస్మాత్త్వం మేనరుచివిషయష్షండమే వాధమత్వా
మామిష్టేనవ్రజ విజయినీ సాధునాస్వాయ నేవ ॥ 86 ॥

తాత్పర్యము:

బహుపురుషులచే నాలింగతలైన స్త్రీల సంగమము (యోషితా బహుసక్తిశ్చ యనున్యాయమున) ఆనందాది శూన్యమని, పెద్దలు జెప్పుచున్నారుగదా? నన్ను నపుంసకునిగాఁ దలచియైన నీవే గెల్చినదానవై నీయిష్ట ప్రకారము నీకుతోచిన మార్గమున వెళ్లుమా (నపుంసకుఁడనియైనను నన్ను వదిలి వెళ్ళితే చాలును. అంతే కాని నేను నీ సంగతినొల్లనని తాత్పర్యము.)

శ్లో॥ స్వీయాసాధ్వీసుమహిత గుణా చేద్ర తారంభ కాలే
మందాక్షాంచప్రకృతి సుభగా కామపూర్ణాంతరంగా ।
కాంచస్పర్శాపగతవినయా కామ హేలావిలాసా
కామం ప్రీతింనయతి రమణం సా ప్రియా న్యాన కాపి ॥ 87 ॥

తాత్పర్యము:

"ఏకత్రైవానురాగశ్చెల్లజ్జాపరంభూణంమంగనానా" మిత్యాది న్యాయముల ననుసరించి స్వకామగుణాదులచే నొప్పి యితర కాలములయందు సిగ్గుచేనొప్పినను రతప్రవేశ సూచక నీవీ స్పర్శాదులయందు ప్రాగల్భ్యాదుల నొప్పి మన్మధవిలాసములుగలదై భర్తను తోషింపఁజేయునదే ప్రియురాలు, తదితర కాదు.

శ్లో॥ యేకామేషు ప్రహతమనసోஉవ్యర్థధర్మాభిరక్షా
భీరుస్వాంతా స్సుకృతగళనే నిర్విచారాః పుమాంసః ।
సేవంతాం తామితరవనితాసంగ మోద్భూత పాపం

పశ్చాత్క్షిప్తొగ్రతమనియమాన్నాశయంతూఢ ధైర్యాః ॥ 88 ॥

తాత్పర్యము:

ధర్మలోపమవునేమోయని, జడిసిన వారైనను పుణ్యము నశించుననియనుకొనక మన్మథబాణ పీడితులై యట్టి పరస్త్రీ సంగమమును కొందఱు పురుషులు చేయుదురు. తరువాత ధైర్యముతో తపస్సునధికముగాఁ జేసి యాపాపమును బోగొట్టుదురు.

శ్లో ॥ నాహందక్షోహ్యుభయమపితత్సంవిధాతుంస్వకామా
త్పాదం శాదేసుమసృణత మేన్యస్యసంపాద్యనీరం ।
తస్య ప్రక్షాళన కరణతస్సం నివృత్తి స్తతశ్చే
ద్యు క్తంమన్యేసుముఖి పురుషా మాంకథంవావ దేయుః ॥ 89 ॥

తాత్పర్యము:

ఓసీ నేను పరస్త్రీసంభోగజన్యపాపము, దానిని పోగొట్టునట్టి తపోరూప ప్రాయశ్చిత్తాదికమును నీ రెండు పనులను గూఁడ జేయలేను. పెద్దబురదలో నెఱిగియు పాదమును బెట్టి తర్వాత నీరు దెచ్చి కడిగికొనుటకంటే బురద తొక్కకుండుటయే మేలని తలంచెద. నన్నెవ్వరేమనుకొనిను సరే.

శ్లో॥ ఇత్యుక్త్వాయాంవిఫలతదుపశ్లేషణౌత్సుక్యబుద్ధ్యా
నిర్యాతాయాంనిజనిలయనంతంస్మరంత్యాంహితస్యాం ।
సర్వేఽభూమస్మృత మహిత తద్ధైర్యభారావయంత
ద్వృత్తాభిజ్ఞా స్వదసుదయితో నిర్జితానంగ ఏవ ॥ 90 ॥

తాత్పర్యము:

ఈ ప్రకారము సురూపవానిచే జెప్పఁబడినదై వానిపొందురాదని యాసక్తిని విడిచినదై వానినేతలఁచుచుఁదనయింటికి వెళ్లినతర్వాత వాని వృతాంతమెఱిగిన మేమందఱము వానియెక్కువధైర్యమును ప్రశంసించినవారమైతిమి. దీనిబట్టి నీభర్త పరాంగనా విముఖుడై మన్మధుని గెల్చినవాడుసుమా యని మేఘుఁడు యక్ష భార్యతో చెప్పెనని తాత్పర్యము.

శ్లో॥ నైదాఘార్కజ్వలనవశత స్తద్వియోగేన సోఽయం
కార్శ్యంయాతః క్రమసముదితం దుర్నివారంనదోవ ।
చిహ్నై స్తైస్తైరయముపగతో వంచితస్స్వప్రియాయా
విశ్లేషేణేత్యఖిలమునయశ్చక్రు రేవంవితర్కం ॥ **91** ॥

తాత్పర్యము

వేసవికాలమందు వేడిమిచే నింకిపోయిన నదమువలె నితడు ప్రియురాలి వియోగము చేత చిక్కినాడుసుమా. అక్కడనున్న మునులందఱు ఇతడు ప్రియా వియోగము గలవాడనిఁయాయాగుర్తులచే నెఱింగి యిట్టివాఁడుసుమాయని యనుకొనిరి.

శ్లో ॥ తూష్ణింభూతేవచనమిదముచ్చార్యతస్మిన్ పయోదే
పీత్వాగాధాంప్రియవిషయిణీం శ్రోత్రయుగ్మేనసాధ ।
ధారాం సౌధీం తదుపజనితానంద సంజీవితాత్మా
ప్రాప్తేవాసీదనితరవిధౌసంతతం సౌమనస్యం ॥ **92** ॥

తాత్పర్యము:

మేఘుఁడు ప్రియవృత్తాంతమునిటు చెప్పి చాలింపఁగా భర్త వృతాంతమనేడి యమృతధారాపానము చేసియాంనదమునబ్రదికినదై యతని వృత్తాంత శ్రవణము వలన నధిక ప్రీతిని బొందినదాయెను.

ఇతి శ్రీత్యాది

శ్రీమంతుడై పూజ్యకవియగు కోరాడ రామచంద్ర కృతమైన

ఘనవృత్తం బను మహాప్రబంధంబున మొదటి సర్గమిది.

“వర్ణ్యం తేనగరార్ణ వాచల” యను అభియుక్తోక్తిని దీనికి మహాకావ్యత్వంబు సిద్ధంబు.

శ్రీగణేశాయనమః

ఘనవృత్తే

ద్వితీయస్సర్గః

శ్లో॥ కాంతో దంత శ్రవణ జనితానందసమ్మోహితాయాం
తస్యాం ప్రేయస్యుదితవచనాథానదక్షంపయోదం ।
పత్యుర్గత్యా ఉపరిచరితంసాథుసఖ్యావదేయం
శ్రోతవ్యం తేసముచితమితి ప్రాహత స్యావయస్యా ॥ 1 ॥

తాత్పర్యము :

ఈ ప్రకారము మేఘునిచేఁ జెప్పఁబడిన సురూపాదర్శనాది వృత్తాంతమును వినుటచే నాయక్షకాంత తనభర్త యొక్క (ఏకపత్నీ వ్రతాదికమును గ్రహించి) మనోనిగ్రహమున కానందమునొంది, భర్తృస్మృతిగల్గుటచే మూర్ఛిల్లెను. మిగుల ప్రేమాస్పదులగు వారి నెడబాసియుండి వారివృత్తాంతము వినునప్పుడు గలిగిన సంతోషాతిశయముచే మూర్ఛనొందుటయను విషయము పురాణప్రసిద్ధము.

శ్లో॥ స్వీయాజ్ఞాతిక్రమణజనిత క్రోధసంక్షుబ్ధ బుద్ధౌ
శాపంయచ్ఛత్యల మిల బిలానంద నేమందసత్వః ।
కాంతా యోగాకలనవశత స్స్వాపదంసంవిచింత్య
స్వప్రస్థానంపరమకథయన్యత్రకుత్ర ప్రయాతః ॥ 2 ॥

తాత్పర్యము :

కుబేరుడు తనపరిచరుఁడగు యక్షుని పరిచర్యాలోపమునకు వాని భార్యయే కారణమగుటవలన తద్వియోగమునే శాపంబుగ నొసఁగెను. అంత నాయక్షుఁడు పోయిన శక్తిగలవాడై తాఁబోవుసంగతి తనవనిత కెఱింగింపకయే తానెచ్చటికో వెళ్ళెనని యాచెలికత్తె చెప్పుచున్నది.

శ్లో ॥ శాపోదంతశ్రవణజనితా వేగసమ్మృష్ట చిత్తా
మూర్ఛామాప శ్రవణదళనస్ఫూర్జ ధూర్భిన్న కర్ణా ।
సారంగీవాభినవసలిలాకాంక్షిణీ ప్రాప్యమేఘం
హాహారావస్సమజనిగృహే వ్యాపదంవచ్మికింతాం ॥3॥

తాత్పర్యము:

తనప్రియుని వార్తవినినతోడనే, ఆయక్షకాంత, నూతన మేఘోదకమునభిలషించి తొలకరిమబ్బుడాయుచాతకాంగనకు కర్ణకఠోరంబగు పిడుగువలెనే, తచ్ఛాపవృత్తాంతము నామెమనమును భేదింపమూర్ఛిల్లినది. అట్టిసమయమున గృహమందలి రోదనధ్వనినేమని చెప్పను.

శ్లో ॥ **యక్షాధీశ ప్రియసహచరీ రక్షణాయస్వసఖ్యా**
భర్తృజ్ఞాత త్రిభువనసవిత్ర్యంబికామంత్రసారా ।
పత్యుః ప్రాప్తాంవిరహజ శుచంమార్ష్టుకామాతదానీ
మే తా ప్రేయోనుమతివశత స్సాధు కారుణ్య పూర్ణా ॥ 4 ॥

తాత్పర్యము:

అప్పుడు తనభర్తనుండియే పొందబడిన పరదేవతోపాసనకలిగిన యాకుబేరుని భార్య, తనభర్తృశాపము వలన తన సఖురాలికిఁగలుగు విరహదుఃఖమును పోగోట్టనిచ్ఛయించినదై, పరిపూర్ణమైన దయకలదై, తన పెనిమిటి యనుమతి వడసి యాయక్షకాంత నోదార్చుటకై యేతెంచె.

శ్లో॥ **త్వయ్యాస్తే మే ప్రియసహచరో వత్సలత్వావృతాత్మా**
ధీర స్త్వాంతాంరచయితుమహం ప్రేషితాతేన చత్వాం
ఏతత్కాలోదిత విరహతో యాహిమావిక్లబత్వం
కాలేకావానభవతిసతీవంచితారుష్టదిష్టాత్ ॥5॥

తాత్పర్యము:

నాప్రియుడగు కుబేరుడు నీయందనుగ్రహము కలవాడైయుండుటవలన నీకు ధైర్యము చెప్పుటకు నన్ను పంపియున్నాడు. ఈసమయమున కలిగిన వియోగమునుగూర్చి విచారపడకుము. కాలమును బట్టి ఎట్టి పతివ్రతలైనను ప్రతికూల దైవముచే వంచితలై దుఃఖమునొందుదురు.

శ్లో ॥ **ప్రాగింద్రాణీ ప్రియసహచరేపద్మనాళెనిలీనే**
దుఃఖంప్రాపచ్చిరవిరహజం క్లేశమాపచ్చలక్ష్మీః ।
తాదృశ్యోన్యా అపి సమభవన్ ప్రాయశోస్మద్విధానాం
కావాగాధాభవతి విహితం కర్మభోక్తవ్యమేవ ॥ 6 ॥

తాత్పర్యము:

వృత్రాసురవధానంతరము, బ్రహ్మహత్యవలన నింద్రుడు స్వపదభ్రష్టుడై సూక్ష్మశరీరముతో పద్మనాళములో వసించియుండుట వలన శచీదేవికి వియోగము కలిగెననుట. విష్ణుని దశావతార సమయములయందు లక్ష్మి వానివియోగమును సహించెనను కథలిచ్చుటననుసంధేయములు. పూర్వకాలమున, శచీ, లక్ష్మీమున్నగువారలే విరహమువలన క్లేశము జెందియుండగా మన బోఁటివారి లెక్కయేమియనియు, పురాకృతమగు కర్మననుభవింపకతీరదనియుఁ జెప్పి యాకుబేరపత్ని యామెనోదార్చె.

శ్లో ॥ ధాతాప్యద్యన్నిగమనిచయప్రాక్రుణే తాపిభిన్న
శ్శీర్షస్థానేనిటలనయనః ప్రాక్సతీవిప్రయోగం ।
శ్రీరామోపి క్షితివరసుతావిప్రయోగంవిషేహే
కేవానస్యుఃపరిభవపదంకర్మణా స్వార్జితేన ॥ 7 ॥

తాత్పర్యము:

ఈ ప్రకారమా కుబేరపత్ని యక్షకాంతనుగూర్చి పూర్వము లోకములను సృజించుటకైన సామర్థ్యంబుగల బ్రహ్మయు, లోకముల సంహరించుటకు సమర్థుండగు రుద్రుండును, జగదేకవీరుండగు రాముండును, స్వార్జితకర్మచే పరిభూతులయిరని చెప్పి ప్రస్తుతమున యక్షకాంతకుఁగలిగిన వియోగమును పూర్వకర్మజనితంబేయనియు కావున ప్రతివారును కర్మబద్ధులు గాక తప్పదనియుచెప్పె.

శ్లో ॥ న స్త్రీ నానోతదుభయవ పుర్నాప్యనిర్వాచ్యరూపా
బ్రహ్మదీనామపిచజననీలోకరక్షా ప్రసంగాత్ ।
నానా రూపావిరచితకృతిః పూజితాచక్రి ముఖ్యై
ర్నిస్త్రైగుణ్యేమహసికుసుమే సౌరభ శ్రీరివాస్తె ॥ 8 ॥

తాత్పర్యము:

స్త్రీపురుషరూపములు గానట్టియు, నానారూపములబొందినట్టియు, లోకరక్షణమే ముఖ్యమగు పనిగాగలదగుటవలన జగన్మాతయని పేర్కొనదగినదియు, బ్రహ్మ విష్ణు మొదలగు దేవతలచేఁ బూజింపఁ బడినదియునగు ఆ పరదేవత, పుష్పములయందు ఘ్రాణేంద్రియమాత్ర గోచరమగు పరిమళమువలెనే, త్రిగుణరహితమగు తేజస్సునందు వ్యాపించినదై తేజోమయస్వరూప మొకటిగలదని చెప్పెను.

శ్లో॥ సైవా శేషాన్హరిహరముఖాన్ మోదఖేదౌనయంతి
తత్తత్కాలేనిజపదనలాసక్తచిత్తప్రభూణాం ।
ఇష్టాన్భోగానిహపర సుఖప్రాపకంజ్ఞాన మీద్యం
యచ్ఛస్త్రీధిమతివిజయతెశ్రీపరాశక్తి రాద్యా ॥ 9 ॥

తాత్పర్యము:

హరిహరాదులకైనను సుఖదుఃఖములొసంగ సామర్థ్యముగల నాపరదేవతను నీవుపాసించిన నీవియోగదుఃఖముపశమించుటేగాక, జ్ఞానోదయంబగుటవలన, విషయవిముఖురాలవై యానందమును పొందగలవని తాత్పర్యము.

శ్లో॥ తస్మాదద్యత్వమపినియతాహారచర్యాక దర్యా
సమ్మర్యాదాశ్రయభగవతీం పాపతామిస్రచాంద్రీం ।
సాసంతుష్టానిజభజనత స్తద్వియోగేనజాతం
తాపంసర్వంహరతితదను స్వేష్ట లక్ష్మీంతనోతి ॥ 10 ॥

తాత్పర్యము:

కావున సర్వపాపములపోగొట్టునాయీశ్వరిని తపోవియమముల సత్ప్రవర్తనగల దానవగుచు ధ్యానింపుము. ఆమెయు నీ సేవవలన సంతుష్టి జెందినదై నీవిరహతాపమును శమింపఁ జేయఁగలదు, ఆమీద నీ కోరికలు లభించునని యాకుబేరుని భార్య చెప్పెను.

శ్లో ఇత్యుక్త్వైవశ్రవసికిమపి వ్యాహృతం సావితీర్య
ప్రాపాగారం నిజమధసఖీ సాధువృత్తిః కుబేరీ ।
తత్కాలాదివ్యపగత మహాశుక్రమా ప్రాప్త ధైర్యా
లక్ష్మీ సేవాకృతిమతిరభూత్యక్తలోకప్రచారా ॥ 11 ॥

తాత్పర్యము :

ఈ ప్రకారము చెప్పినదై యాకుబేరపత్ని యక్షకాంత శ్రోత్రమందొక మంత్రమునుపదేశించి తనగృహమునకు నిర్గమించెను. అనంతరమందు (అనగా నాకుబేరాంగన మంత్రోపదేశము చేసినది మొదలు యక్షకాంతయు శోకమువిడిచి, లక్ష్మీ సేవాయత్తైక చిత్తయగుట వలన ప్రాపంచిక విషయములనుండి తొలఁగినదై తత్సేవాసక్తురాలయ్యెను.

**శ్లో॥	వ్యాఖ్యాత్రీవప్రకృతి మహితం పద్మినీత్వంచ బుధ్వా**
కల్యైకల్యప్రసరణ కలాలోచనోత్ఫుల్లపద్మా ।
స్నాత్వాసీనాసురుచిరపదేపీఠదేశె దృశాళి
ప్రోతఘ్రాణా కిమపిజపతి స్మాధ్వనివ్యాహరంతీ ॥ 12 ॥

తాత్పర్యము:

ఆయక్షకాంత తపః ప్రకారం బెట్టిదనిన తాను పద్మినీజాతి స్త్రీయగుటచే ప్రాతఃకాలమున తామరతీగెయెట్లు వికసించునోయట్లె తన కనుదమ్ములను విప్పి తన పద్మినీత్వమును ప్రకటించుచున్నదై స్నానముఁజేసి శుభప్రదమైనసుఖాసనమునకూర్చున్నదై, నాసాగ్రమందు దృష్టి నుంచి నిశ్శబ్దముగ జపము చేయనారంభించెను.

**శ్లో ॥	ఫుల్లాంభోజ ప్రభవరససంభావితంశీతమంభ**
స్సంపుష్టోప్రాసుతమపి పయఃకల్పితేనాదనాయ ।
స్వాంతర్గంధార్జనమతిమరుత్సంగత ప్రాణవర్గా
దేవీ ధ్యానాపహృతమహితాగారకృత్యేయమాసీత్ ॥ 13 ॥

తాత్పర్యము:

తపంబాచరించుచున్న నీ యక్షకాంత పరదేవతాధ్యాన పరవశయగుటచే పద్మసంవాసితంబులగు శీతలోదకంబులను గాని, చక్కనియావుపాలను గాని యాహారముగా గ్రహింపక పోయెను. మఱియు నామె ప్రాణవాయువులతో సంబంధము నొందవలెనని కోరికతో వెలుపలి పిల్లవాయువులు, మెల్లగా నీమె శరీరమున, జొచ్చి బయలు వెడలుచున్నవాయన్నట్లీమె నిశ్వాసోశ్వాసములమరుచుండె. కావున నీమెకు వాయువు మాత్రమే జీవనాధారంబనియు, నదియు బుద్ధిపూర్వకముగ గ్రహింపకుండెననియు “స్వాంతర్గంధా” ఇత్యాదివిశేషణముచే తెలియుచున్నది.

**శ్లో ॥	ఏవంజాతెకియతిమహతేఽనేహసిక్లేశలబ్దే**
స్వప్నె దేవీ విహితవిలసత్సన్నిధానైవమూచే ।
తుష్టైవాహంతవనియమతస్త్యక్త తీవ్రప్రతాస్యా
మత్కారుణ్యాదుపరి మహితెభోక్ష్యసే భవ్యభోగాన్ ॥ 14 ॥

తాత్పర్యము:

ఇట్లు కొంతకాలము తపస్సు చేసినపిమ్మట ఆపరదేవత స్వప్నమందు ప్రత్యక్షయై, “నీతపమునకు మెచ్చితి” ఇట్టికఠినవ్రతమికసల్పజనదు. నాయనుగ్రహము వలన నీకు సుఖములు గలుగునని చెప్పెను.

శ్లో॥ భక్త శ్రీణీసరతరళతస్తస్యయక్షేశ్వరస్య
వ్యాహారంమెఽ ద్యవిఫలయితుంనోచితంసత్యమేతత్।
మత్సేవాతస్సముదితరసాప్యస్మి వాంవిప్రయోగం
నేచ్ఛామ్యద్యప్రవిఘటయితుంవర్తతేబీజమన్యత్ ॥ 15 ॥

తాత్పర్యము:

భక్తులలో నగ్రగణ్యుడగు నా కుబేరునియొక్క వాక్యముల వ్యర్థముగాగఁజేయుట దుర్లభము. (భక్తవాత్సల్యము వలన మూమ్మూర్తులైన కట్టుబడుదురసుట) నీ నియమపూర్వకమగు సేవకు మిగుల సంతసించినదాననైనప్పటికి, జన్మాంతరకర్మవిశేషము వలన ప్రాప్తించిన మీ వియోగము పోగొట్టసాధ్యము కాదు. కావున నీతపంబుడుగుము.

శ్లో॥ పూర్వోత్పత్తౌదుహితృవరయోర్దర్పకోద్యద్రిరంసాం
జ్ఞాత్వాప్యేకో మతివిరహతోలగ్న కోభూన్న దైవాత్।
సోస్మిన్జన్మన్యథత వపతిఃప్రాప్తబాధోవియోగా
త్కిం నోకర్మ స్వఫలముచితం సంతనోతీహజంతోః ॥ 16 ॥

తాత్పర్యము:

పై జెప్పిన కారణమేమనగా, నీపతి వెనుకటిజన్మమున తన పుత్రికయునల్లుడును నొండొరులపై మరులు గొనియుండుట. దెలిసియును, తెలివి లేమిచే వారి సమాగమమును సమకూర్చకపోయె, కాన నీజన్మమున తాను పూర్వమొనరించిన వియోగఫలము నిప్పుడు నిన్నెడబాయుటచే ననుభవింపవలసె తామొనరిచిన కర్మఫలమెంతటి వారికైన ననుభవింపక తీరదుగదా!

శ్లో ॥ అన్యోన్యోద్యత్ప్రణయవశతాజాతకందర్పదర్ప
క్రాంతక్రీడావశగమన సోరర్థయూనోః కయోశ్చిత్।
ఆళీహిత్వం స్వపదవినయం బోద్దు కామావకాశం
మాదా ఏవంత దసివిధురాశాపఏవ ప్రసహ్యః ॥ 17 ॥

తాత్పర్యము:

తొలి బాముున నీవొకరికడ చెలికత్తెవైయుండి మోహవశంబున మదనక్రీడకై వేడుకపడుచున్న జవ్వనులకు నాశాభంగముగ నీయందు వారికిగల వినయాదుల బరిశీలించుటకై (అనగ తనను తిరస్కరించి క్రీడార్థమొండొక తావుకేగెదరో, తనయందలి యాదరము చేత మకుతుకంబు వెలిబుచ్చకుండెదరొాయను పరిశీలనకై) వారి ప్రేమాంకురముల వృద్ధి జెంది ఫలింపనవకాశమియ్యవైతివి, కావుననే నీకీ వియోగము సంభవించె. స్వయంకృతమగుకర్మ ననుభవించిన గానితీరదు.

శ్లో॥ **ఇత్యాదిశ్యస్ఫురితకరుణాసారమంతర్హితాయాం**
తస్యాం కామేశ్వరవరతనావుత్థితై వాస్మదాలీ ।
తద్వృత్తానం సమగదదరం సంప్రసన్నాత్మవృత్తి
స్తేనాభూచ్ఛవ్యపగతమహో దైన్య తాపాతి రేకా ॥ 18 ॥

తాత్పర్యము:

ఈప్రకారమాలలితామహాదేవి కరుణారసము వెల్లివిరియునట్లుగా, తొలిబాముున వీరొనర్చిన యపరాధముల వెలిబుచ్చి, మీదశుభంబొనగూడునని చెప్పి యంతర్ధానము నొందె. పిదప నీయక్షకాంతయు దుఃఖమును వీడి దేవీవాక్యములవలన నోదార్పు జెంది నిర్మలమనస్కయై యీవృత్తాంతమును మాకుంజెప్పె.

శో॥ **అప్యేవంసామమసహచరీత్యక్త భోగానుషక్తి**
శ్రీదేవీముత్కరణకరణ వ్యాపృతిర్వీత ఖేదా ।
తత్సేవాసుప్రయతహృదయాసాయమాపీత దుగ్ధా
తత్కారుణ్యోదితశితమతిర్వర్తతేసాధువృత్తా ॥ 19 ॥

తాత్పర్యము:

ఓ మేఘుడా ! ఈప్రకారము నా చెలియగు యక్షి పరదేవతచేనోదార్పబడినను, ఐహికసుఖేచ్ఛలను వీడి లలితాంబికనింకను మెప్పించుటకై పూజించుచు, తత్పూజాపరవశ యగుటచే దుఃఖోపశమనంబునొంది, దివసావసానమువరకు భుజింపకయే నిర్మలమానసయై సద్వ్యాపారంబుల కాలంబు పుచ్చుచు, క్షీరోపహారిణియై యున్నది.

శ్లో॥ గానస్థానేపరశివవధూ దివ్యనామావళీనాం
గాథాస్థానేభువనజననీ భవ్యలీలాకథానాం।
క్రీడాస్థానే చిదనలజనేర్భండదైతేయ యుద్ధ
ప్రాగల్భ్యానాంప్రతిదిన మహో బోభ వీతి ప్రసక్తిః ॥ 20 ॥

తాత్పర్యము:

ప్రతి దినమును సంగీత స్థానమున లలితాసహస్ర నామావళీ పఠనమును, పురాణశ్రవణసమయమందు జగజ్జనని లీలా కథలను వినుచును, ఆటలస్థానమున ఆ లలితయొక్క భండాసురవధ నైపుణ్యావలోకనము చేతను, నాయక్షకాంత కాలయాపనము చేయుచున్నది. ఎల్లప్పుడును సమస్త కార్యకరణంబున నామెమనము పరదేవతాయత్త మయియుండెనుట.

శ్లో॥ శారీయాసీత్సురతసమయ వ్యాహృతోద్ఘాటనేన
వ్రీడాహాసస్ఫురణజనితా మోదభార ప్రదాత్రీ।
తాంమార్జాలిమివనగణయత్యేవసాస్మద్వయస్యా
శార్యాహారేవిగళితమనాః కార్శ్యమాలంబతేఽపి ॥ 21 ॥

తాత్పర్యము:

మఱియు పూర్వము కేళీ మందిరమున క్రీడాసమయమందలి రహస్య వచనములను కాలాంతరమున వెల్లడించి తనకు సిగ్గును నవ్వును మాటమాటికి గల్గించెడి పెంపుడు గోరువంకను గాంచి యమితానందమునొందు, నీమెయిప్పుడు వియోగముచే చిత్తస్వాస్థ్యము లేక యాహారాదుల జోక్యము కలుగజేసుకొనకుండుటచే తిననొల్లక చిక్కుచున్న నాపక్షినిగాంచి లెక్కజేయకయే మార్జాలమునువలె తిరస్కరించుచున్నది. అనగ "దుఃఖితేమనసిసర్వమసహ్య"మ్మనునట్లు చిత్త స్వాస్థ్యము లేనియీమెకు దేవ్యుపాసన గాక మఱేమియు రుచించుట లేదని తాత్పర్యము.

శ్లో ॥ పున్నాగస్యచ్ఛదవిటపిసంక్లృప్తనీలాభ్రబుద్ధే
ర్మాలేదూర్వాసితమరకతగ్రావసందీప్రపీఠె ।
బర్హ్యాసీనోరిపుమపిశరత్కాలమాకాంక్షతేఽహో
ధీమాన్ భావిప్రమదహృదయశ్చాత్ర వంమాంక్ష తేయః ॥ 22 ॥

తాత్పర్యము:

ఆకులయొక్క వైశాల్యము చేత మేఘమను భ్రాంతిని కలుగజేయుపున్నాగవృక్షము యొక్క మూలమందు, దూర్వాంకురములవలె పచ్చనైన పచ్చరాపీటపై నుండిన నెమలియును, ఇప్పుడు తనకు శత్రువయినను, యక్షునిశాపావధియగు శరత్కాలాగమమునే కోరుచున్నదివలెనెయున్నది. భావి శుభంభులగోరి యప్పటి కడగండ్లకు బాల్బడ సమకట్టువాడే బుద్ధిమంతుడు.

శ్లో॥ కీ రేబింబభ్రమపరనశేస్వాధరాస్వాదనోత్కె
గచ్ఛత్యారాత్స్వనలయమణీ శ్రేణికాదర్శనేన ।
కారుణ్యాద్యాకరకఫలభూబీజ బుగ్ధింవ్యతానీ
త్సానోపశ్యత్యపివిధురితాదుఃఖినః కిన్నుసేవ్యం ॥ 23 ॥

తాత్పర్యము :

నా చెలియొకప్పుడు విలాసముగ చిలుకను జేరదీయునప్పుడది 'దొండపండను' భ్రమచే నీమెమోవిని గఱవయత్నింప, దనముంజేతి కంకణమందలి మాణిక్యముల వరుసను జూపి దానికాహారంబగు దాడిమబీజముల భ్రమగలిగించి తన యధర స్పర్శనమునుండి తొలగించుచు విలాసముగ కాలము పుచ్చుచుండెడిది. ఇప్పుడట్టి సంతోషమును వీడి వానిని చెంతనైన జేరనిచ్చుటలేదు. దుఃఖవంతున కెవ్వియుముదంబొసగ సమర్ధములు గావు.

శ్లో॥ ప్రోద్యత్రోప్షీ నిచయలతైః కర్కశైః పద్మకోశై
శ్శోణాంభోజచ్ఛదసురుచిభిర్మందమందైశ్చభంగైః ।
యానశ్రీభిర్విశదగరుతాంతీరభూరుట్పి కానాం
నాదైర్వాపీస్వమనుచరతీతీర్ష్యయేవేక్షితేనో ॥ 24 ॥

తాత్పర్యము

వియోగదుఃఖార్తయగు నా యేలిక జలక్రీడాదులఁ బరిత్యజించుటేగాక, క్రీడార్థంబగు దిగుడుబావి తనయవయవ విలాసంబున కనురూపంబులగు మత్స్యాది వస్తుసముదాయము గ్రహించి శృంగారాకృతివహించిన యొక స్త్రీవలెనే, ఇప్పుడు కృశించియున్న తననధిక్షేపించుననితలఁచి యీర్ష్య జెందిన దానివలెనే దానిగనుగొననైన

తలపెట్టదు. లోకమునకష్టదశలో నుండువారు పూర్వమున తానుభవించినట్టి సౌఖ్యము ననుభవించుచు విలాసముగ నుండెడివారి గాంచిన, తమపూర్వస్థితిస్మరణకు వచ్చుటచే దుఃఖంబమితంబగుననియెంచి నట్టివారి విషయమై యీర్ష్య జెందినవారివలెనె వారి జూడ నొల్లరనుట లోకానుభవ ప్రసిద్ధము.

శ్లో॥ స్వాజ్ఞాకర్త్ర్యపిపరిజనే హాస్వయం ప్రేమ భావా
దాగారాంతస్థగితలలితా లేఖ్య లావణ్యా హేతోః।
వక్షోజాతాంబరవిలసనం యావిధత్తే స్మ సేయం
నైవాపశ్యత్తదుదితశుచా తానిమాలిన్య భాంజి ॥ 25 ॥

తాత్పర్యము :

పూర్వమందు సేవకులున్నను స్వయముగనే తన క్రీడాగృహమందలి చిత్రలేఖ్యముల ప్రేమచే, తన పైటకొంగుచేతనే శుభ్రము చేయుచుండెడిది. అట్టి యీమె ఈ విరహదుఃఖముచేత వానివంక జూచుటయైన లేదని యాయక్షి చెలకత్తె మేఘునితో చెప్పెను.

శ్లో॥ ఇత్యాఖ్యాత్ర్యామమృతచరితం సాధుసఖ్యాం ప్రవృత్తం
ధ్యానాధీనామలినమనసా ముక్తకల్పాధయక్షీ।
ఆసీనాసాచరణనికటె సన్నిషణ్ణంపయోదం
ప్రేమ్ణాలోక్య ప్రకృతముచితం వ్యాహృతం వ్యాజహార ॥ 26 ॥

తాత్పర్యము :

తన చెలికత్తె యీప్రకారము తనవృత్తాంతమును చెప్పిన తర్వాత దేవతాధ్యానముచే స్థిమితపడిన మనస్సుకలదై యీయక్షిలేచి కూర్చుని, తన సమీపముననున్న మేఘుని జూచి చెప్పదొడంగెను.

శ్లో॥ అభ్యాశేతేనకిమపి మయావత్ససంగోపనీయం
యత్త్వం తేనాత్మతనుజధియా ప్రేయసా స్వీకృతోసి।
తస్మాదద్యోచితమపినవాకథ్యతెమత్ప్రియస్య
శ్రోత్రాతిథ్యంకురు చపరతో విస్మరేదంవచో మే ॥ 27 ॥

తాత్పర్యము :

ఓ మేఘుడా! నాభర్త చేతను నీవు పుత్రబుద్ధిచే స్వీకరింపబడితివి గావున నీ యెదుట దాచతగినదేదియులేదు. కావున రహస్యమగుటవలన చెప్పకూడని విషయము లెవ్వియునుండవుగాన, చెప్పుచుంటిని ఈ వృత్తాంతమును నా ప్రియునిమనంబలరించునట్లు చెప్పి వెంటనే మఱచి పొమ్ము. ఇంకొకచో ప్రకటింపతగినది కావనితాత్పర్యము.

శ్లో॥ హాస్యేనాపిప్రియఇతి మహాన్ వంచనీయోనలోకై
స్తచ్చేత్తేషాం భవతివిపదా సత్యమేవం బ్రవీమి ।
అస్మత్కప్తోఽయమితి తిమిరధ్వంసనే చేదగారే
స్పృష్టో దీపోనదహతికరంతక్షణే నైవ కర్తుః ॥ 28 ॥

తాత్పర్యము :

లోకమున పూజ్యుడైనవాడు ఇష్టుడుగదాయని పరిహాసమునకైన వంచింపతగినవాడు కాదు అటువంచించినయెడల వారికి అనగా అటువంచింపబడిన వారికి కీడుమూడుననుమాట సత్యము. చీకటిని పోగొట్టుటకొక దివ్వె మనచే నిర్మింపబడినదే గదాయని స్పృశించినచో చేతిని కాల్పకుండునా? అట్లనే దీపమును స్పృశించివంచింపఁబడి దుఃఖించినటుల, నీయందలి విశ్వాసముచే దెల్పిన మానర్మాలాపముల వెలిబుచ్చినచో మేము దుఃఖాస్పదులమగుదుము, కావున నట్లుచేయఁదగదని భావము.

శ్లో ॥ మద్రూపాణాం మహిత మహసాం హేమ పాంచాలికానాం
కాంచిత్కామార్దిత తమమనా శ్చుంబతిస్మస్వబుద్ధ్యా ।
మధ్యే తాసాం విహితవసతి స్తన్ని రీక్ష్యాత్తమోదా
కార్ష్ణంహాసంసపదిజనిత వ్రీడయామాంవివేద ॥ 29 ॥

తాత్పర్యము :

పూర్వమొకానొకప్పుడు మా కేళీమందిరముల విలాసార్థమైయుంచిన నా ప్రతిబింబములనందగు బంగారు బొమ్మలనడుమనుండగా, నాప్రియుండు మఱులుగొని, నా ప్రతిబింబమునె నన్నుగా భావించి ముద్దిడ సమీపమున నున్న నేను, నాయందు వానికిగల యనురాగాతిశయమున గలిగిన కుతుకంబును హాసపూర్వకముగ వెలువరింప కొంచెము సిగ్గుజెందినవాడగుచు నన్ను గుర్తుపట్టుట జూచిమిగుల సంతసించితి.

ఇందువలన వీరి యైశ్వర్యమును నిత్యమును చూచుచున్న తన పతికే నూతన పాంచాలికవలె కన్పట్టుటవలన నామెలానణ్యాతిశయమును, వీరియమితంబగు నన్యోన్యానురాగంబును వెల్లడియగుచున్నవి.

శ్లో॥ తత్రా నేహస్యుదిత లలి తాసుందరత్వంతయాలం
సంక్రీడస్వపి యతమమితి వ్యాహరంధీర భావా ।
పశ్చాత్తాపవ్యధితహృదయం వీక్ష్యతం క్లాన్త బుద్ధిం
మత్పీనోరు వ్యధిత జఘనస్యాస్యవక్త్రంవ్యచుంబం ॥ 30 ॥

తాత్పర్యము :

ఆసమయమున నేను మిగులనవ్వి, ఓసుందరుడా ! నీవాబంగారు బొమ్మతోనే నీ యభీష్టముల నెరవేర్చికోమ్ము అని ధీరత్వముతో పలుక నాతడు పరితపించిన మనస్సు కలవాడగుటచే నిరుత్తరుడగుటఁజూచి యాలింగన విశేషములచే నాతని మోముముద్దిడితిని.

శ్లో॥ కాలేకస్మింశ్చనరతివిధా భేదతస్సంప్రసక్తం
లాక్షారాగం హృదయకలితం మత్పదారోపితంతం ।
సందర్శ్యైవంపదవిసరణంకిన్ను తేయుక్త మాళీ
త్యుక్త్వాప్రీడా చకితమనసం మాంని నాయాతి మోదం॥ 31 ॥

తాత్పర్యము :

ఒకానొకప్పుడు రతిబంధవిశేషమందు తన హృదయమున నంటిన లత్తుకను జూపి, తననిటుల తన్నుటతగునాయనియడిగి, సిగ్గుచే జడిసిననన్ను నూతనవధూసంగమ సౌఖ్య ప్రకటన పూర్వకముగ, మిక్కిలి సంతోషపెట్టెను. వీని హృదయము లాక్షారస చిహ్నితమయినదనుట వలన ధేనుకాది బంధలక్షణముల తెలియజేయుచున్నది.

శ్లో॥ నైతత్యఖ్యాలపి నిగదితం ప్రీడితం వత్సతావ
త్ప్రజ్ఞానాగ్ర్యం మనసిజ కృత వ్యాధిపాథోధిపోతం ।
చేతస్సంపీడనకృతియుజామాప్తసత్సన్ని ధానే
వాచాముచ్చారణమయి భవత్యేవకించిత్సుఖాఢ్యం ॥ 32॥

తాత్పర్యము :

ఓ మేఘుడా, లజ్జాకరంబైన యీమాటలను నేనాసఖురాలితోనైనఁ జెప్పియుండలేదు. మన్మథబాధాసముద్రమును తరింపతెప్పయగు నీరహస్యమగు యానవాలును పుత్రునివలె విశ్వసించి నీతోనిప్పుడు జెప్పితి. లోకమున యాప్తులయెద్ద తమకష్టముల వెల్లడించుకొనుటచే, కొంత మనోవిశ్రాంతి కలుగుటయు, వారి సానుభూతికిని యుపకారమునకును పాత్రులజేయుట ప్రసిద్ధమే. కావున నాదుఃఖమును జూచి కరుణగలవాడవై నాభర్తకీయుదంతము తప్పక చెప్పి మా బాధ తొలగింపుమని తాత్పర్యము.

శ్లో॥ ఏ తాదృగ్వ్యాక్తతికధనతస్సాంప్రతంమామవజ్ఞా
పాంత్రంనార్యోచితమతిపరిజ్ఞానశూన్యాంనిబోధ ।
కామార్తః కింనకధయతిభోః కాలతస్సంయతాత్మా
వక్త్యేవాపత్రపమవికల స్స్వేహితంత్యక్తమానః ॥ 33 ॥

తాత్పర్యము :

ఇట్టి లజ్జాకరంబులగు విషయములఁజెప్పుటచె, యోగ్యతావిహీనురాలగను, తిరస్కారపాత్రముగను నన్ను తలచుట తగదు. కామార్తుడైనవాడు తనలాభమునే కోరుచు, నభిమానమువీడి, యుక్తాయుక్తవిచక్షణ చేయజాలక సిగ్గును విడనాడి తనరహస్యముల వెల్లడించుకొనును.

శ్లో॥ యక్షాధీశ ప్రహితభిదురచ్ఛాపసంపీడి తాత్మా
ముక్తైశ్శ్వాసై రశిశిరతరైర్ధంత వాసోరుణాభం ।
కింస్విత్కుర్వస్నతిమపి విభంవర్తతే నప్రియోమే
నాడీలక్ష్యాకృతిరరసతాజ్ఞేయకాయోఽ ద్యహంత ॥ 34 ॥

తాత్పర్యము :

పిడుగును బోలి హఠాత్ప్రాప్తంబైననీకుబేరశాపమువలన బాధితమైన మనస్సు గలవాడై, వెచ్చని నిట్టూర్పులచే నరుణంబగు తనయధరముకందుచుండ, నా హారాదులు లేక శుష్కించిన కాయము గలవాడగుటచే నరములు బైటపడి యానవాలు పట్టతగనట్టు మాఱురూపమును నొందినవానిగా నాభర్తను తలచుచున్నాను.

శ్లో ॥ మన్నేత్రాంతర్విహిత మహితే నాంజనేన ప్రకామం
నీలంతస్యాధరదళమదో గౌరవాలోకభీత్యా ।
చుంబంతీతం ప్రతీముహూరహంకచ్ఛురత్వచ్యుతం వ్యా
తన్వంతాదృగ్భవుకపదవీ క్వా స్విత్తీహం కరోమి ॥ 35 ॥

తాత్పర్యము :

ఒకానొకప్పుడేకాంతమున నా నాథుడు ముద్దిడుటకు యోగ్యస్థానమై కాటుకచే నలంకరింపబడిన నాకన్గవనుముద్దిడ, నాతని మోవిపైనంటిన కాటుకను పరులుచూచెదరేమోయను భీతిచే, పలుమరు నాతని మోవి తేనియనానుట యందాశక్తి జూపి ముద్దిడుటచే నాయంజనముచేనైన కళంకమును పోగొట్టితిని. అట్టి శుభమైన కాలము మరలనా కెప్పుడు సంప్రాప్తమగునోకదా.

శ్లో॥ త్వద్విశ్లేషానలనిలయనేమానసే మే ప్రభూతా
న్సంకల్పాంస్తాన్నతివిషయకానుల్మకానిజ్వలంతి ।
గాఢాశ్లేష ప్రణయనవిధాలబ్ధనం పార్థి తార్థా
చూర్ణీకర్తుం హృదయితయతెతేనివేద్యం కిమస్తి ॥ 36 ॥

తాత్పర్యము:

విరహాగ్నిచే నెఱయుచున్న మనస్సునందు పుట్టి ప్రజ్వలించుచున్న నిప్పుకణికలవంటి యాసంభోగ సంకల్పములను నీ గాఢాలింగనముచే కృతార్థురాలనై నశింపజేయుటకై కోరుచున్నాను. మనమునకు సంతాపకరములగుటచే సంకల్పములకు నుల్మకములకు నుపమానోపమేయభావము. చూర్ణీకరణమువలన కొరువులునశించనట్లు నిన్నెడబాసినపుడు నామనమున గలిగెడికోర్కెలు సంతాపహేతువులు గాన, నీ సంయోగముచే నాసంతాపమును నశింపజేయ నెంచితినని తన భర్తనుద్దేశించి మేఘునితో చెప్పెననుట. మాకు ప్రాణదాతవగు మేఘమా! యీసందర్భమున నీతో చెప్పకూడనిదెద్ది కలదు.

శ్లో॥ ప్రాణాస్స్యుశ్చేద్భవతి భవుక శ్రేణిసంవీక్షి తేతి
జ్ఞాత్వా వాక్యం ప్రమితివిషయం చిన్తయన్తీ సమంతాత్ ।
త్వద్వి శ్లేషోదితవిపులశుష్మి ర్ఘరీకృధకృథా
త్సోఢా భావీప్సితశుభధియా చక్రవాక్యేవరాత్రిః ॥ 37 ॥

తాత్పర్యము:

'జీవన్ భద్రానిపశ్యతీ' యనునారోగ్యక్తి ననుభవమునకు తెచ్చుకొని భావి శుభముల నిరీక్షించుచునూ, నీవియోగమువలన సంప్రాప్తంబైన నీవిపులంబగు దుఃఖప్రవాహమును చక్రవాకాంగన తనకు వియోగకారణంబగు రాత్రిని ప్రాతఃకాలమున తిరిగి సుఖముల బడయవచ్చునను యాశచే నెట్లు గడపుచుండునో, యట్లే శాపావసానంబున భవత్సమాగమ సుఖాశాబద్ధురాలనై, యతికష్టముచే తరింపనుంకించుచున్నాను.

శ్లో ॥ జానీ షేత్వం తవసవిదితం మామకం ఛందవృత్తం
జ్ఞాతే స్వీయాశయనిగదనం దీపవచ్చంద్రి కాయాం
తస్మా త్ర్పాజ్యం వచనమిహవోవచ్మి కిం తేనిగాద్యం
తుల్యావస్థాఖలుత వచమే దైవక్లుప్తాని తాంతం ॥ 38 ॥

తాత్పర్యము:

సర్వము నెఱింగిన నీకు నా మనోవృత్తము మఱల దెలియజెప్పుట వెన్నెలలో దీపంబిడినయట్లు విఫలమే గాన నింకనే జెప్పదగిన దెద్దియుగానరాదు. దైవయోగమున పాప్తించిన నీవియోగమున మనమిరువురము సమానదుఃఖమునే యనుభవించుచూ సమానాభిప్రాయములుగల వారమగుటచే నేచెప్పవలసినదేమున్నది.

శ్లో॥ నీహారార్తా గతవతివనీ శ్రీతనూజాప్తసంగం
గ్రీష్మేఽతీ తేతదనువరటా మానసంసార సేశం ।
ఘస్రేఽతీతేఖలు కు ఖదినీ కైరవాప్తంయధాహం
శాపస్యాం తే త్వదభిగమనం కామయేదుర్బలాత్మా ॥ 39 ॥

తాత్పర్యము:

ఆకురాలుకాలమందు కృశించినవని, వసంతకాలమును, గ్రీష్మము గడచినదగుచుండగా వర్షకాలమున హంసమానససరస్సునున్ను పగలుకాంతిహీనమై యున్న కలువతీగె, రాతిరి చంద్రుని యాశించినట్లును, శాపాంతమున నీసంయోగము నాశించియున్నదానను. వర్షకాలమందు హంసలకు, ఇతర ప్రదేశముల వర్షపునీరు రోగహేతువుగాన మానససరోవరమున కేగునని ప్రసిద్ధి.

శ్లో॥ మద్వాక్యేన ప్రియసహచరం మత్ప్రణామాళి పూర్వం
క్షిప్రంగత్వా కథయతమిహోజ్జీవయాతి ప్రయత్నాత్ ।
ఈశ్చాద్వర్షాచలనయనయాభుక్తయాభూరి కాలా
త్సంగమ్యే స్టాన్యనుభవశుభాన్యద్య వత్స ప్రయాహి ॥ 40 ॥

తాత్పర్యము:

ఓ మేఘుడా ! నీవాయక్షుని జూచిముందుగా నా నమస్కారములఁ జెప్పి నేనింతకుమున్ను నీతో జెప్పిన రహస్యములై విశ్వాసార్హములైన వాక్యములను, వియోగావస్థయందు కృశించిన వాని రూపాదులమనమున భావించినపుడెల్ల, నేఁజెందు దుఃఖమునున్నూ (అనగ = మద్రూపాణా "యక్షాధీశ ప్రహితభిదిర" ఇత్యాది శ్లోకాభిప్రాయమను) శీఘ్రముగా నాప్రియునికి విశదపఱచి యెట్లైన వానిని బ్రతికింపుము. అనంతరము మాకుపకారవెునర్చుటకుగా చిరకాలము నుండి నిన్నెడబాసిన వర్షాంగననుగూడి, సర్వదా సుఖించుచుండుము. సత్వరంబుగజునుము.

శ్లో॥ ఇత్యుక్త్వాతం ప్రియతమసఖంసాధుసమ్మాన్యరత్నై
ర్విద్యుద్యోషారుచికర పదైర్విస్మయా ధానదక్షైః ।
సఖ్యాసాకం ప్రముదితమనాః పూర్వవద్రమ్య వృత్తా
కాష్ఠాః కల్పానీవచగమయన్వేవతస్థౌ ప్రహృష్టా ॥ 41 ॥

తాత్పర్యము :

ఈవిధముగా మేఘునితోఁ జెప్పి మెఱుపనెడియతని సహచరిని మిగుల యాశ్చర్యజనకములగు కానుకలచే బహుమానించి, తనభర్త వృత్తాంతము దెలిసెగదాయని తనచెలికత్తియతో గూడి సంతసించి, మునుపటివలెనే పరదేవతా పూజ సల్పుచు నిముసమొక కల్పముగగడపుచు సంతోషముకల దానివలెనే యుండెను.

శ్లో॥ యక్షామోదోదయకర కథాలాభ సంతుష్ట చేతా
స్తత్సమ్మా నాచ్ఛశభృదుదయాదుత్కటానంద వార్ధిః ।
స్వప్రస్థానోచిత సుమహితామంత్రణం కాంతవర్ణం
కుర్వాణోయం జలభృద కరోద్గర్జితం వర్జితాధిః ॥ 42 ॥

తాత్పర్యము :

యక్షునకు సంతోషకరమగు వార్త లభించుటచేతను, యక్షకాంతయొనర్చిన సన్మానమునను, మిగుల సంతసించినవాడై మేఘుడు, తానుబయలు దేరునపుడు సెలవు పుచ్చుకొను వాక్యమాయననట్లు గర్జనము చేసెను. ఇచ్చట మేఘునికి స్వాభావికమగు గర్జనము యక్షకాంతవలన ననుజ్ఞపుచ్చుకొను వాక్యమువలెనుత్ప్రేక్షింపఁబడియె.

శ్లో॥ తత్ప్రాగుక్తాయనగతివశస్త్రత్రతత్రాతిచిత్రా
ణ్యాతన్వానోంబక విషయతాంతద్ద్వితీయాగుణౌఘాన్ ।
తత్సంపత్తింమనసికలయంశ్చిత్రకూటంసమేత్యా
ద్రాక్షీద్యక్షం విరహకృశతాక్షిప్త బాలేందుపక్షం॥ 43 ॥

తాత్పర్యము :

పూర్వమున నా యక్షునిచే "మార్గంతావచ్ఛృణుకథయత" ఇత్యాది శ్లోకములఁ జెప్పబడిన మార్గమును బట్టి ప్రథమమున తొందరచే వచ్చియుండుటచే చూచుటకు వీలులేక విడువఁబడిన యాయాచమత్కారములనిప్పుడు సావకాశముగ జూచుచున్న వాడై, యాయక్ష భార్యగుణాతిశయమును, సంపత్సమృద్ధిని మనమున తలంచుచూ చిత్రకూట పర్వతముఁజేరి బాలచంద్రునివలె కృశించియునందమగు నా యక్షుని యాకారమును జూచెను.

శ్లో॥ క్లాంతం వృష్టేరనుగమతస్తద్వియోగేన కామం
సస్యక్షేత్రం బిసమివరవిద్యోతసన్తాపితాంగం ।
గర్తేస్ఫీతేనిపతితమివక్షీబమాతంగనాథం
సత్వోద్రేకక్షయకరజ రాశ్లిష్టకంఠీరవాభం॥ 44 ॥

తాత్పర్యము :

మేఘుడు వెళ్ళి చూచునప్పటి కా యక్షుడు, వర్షము లేక నెండిన పొలమువలెను, ఎండచేవాడిన తామరతూటివలెను, ఓద (ఏనుగులను పట్టుటకు గొయ్యి) మందుదగుల్కొనిన మదపుటేనుగువలెను ముసలితనముచే జలహీననమగు సింహమువలెనున్నవాడు.

శ్లో॥ లోపాముద్రా సహచరకరగ్రస్త పాథోనిధానం
బాణా శ్రేణీశరణకరణాక్షిప్తకల్మాషకాయం ।

నీలాంభోభృచ్చకలవికలద్యోత పీయూష పాదం
రాహుస్పర్శాదివ నిహత గోవిభ్రమం పద్మబంధుం ॥ 45 ॥

తాత్పర్యము :

విరహబాధచే నాయక్షుడు, అగస్త్య చుళుకగతుడైన సముద్రునివలె చిక్కినవాడును, ఉన్మాదావస్థయందు కంటకప్రదేశముల పరుండుటచే మలినమైన శరీరగముకలవాడును, నల్లనిచిన్న చిన్న మబ్బులచే క్రమ్ముకొనబడినవాడై ప్రకాశము తగ్గిన చంద్రునివలె నున్నవాడును, గ్రహణ సమయమున కాంతి శూన్యుడగు సూర్యునివలెనున్నవాడు.

శ్లో ॥ వన్యామార్గా గమనచకణా లగ్న తత్కంట కాళిం
నానాభూమీశయనజకిణి శ్రేణి కాదంతు రాంగం ।
ప్రాతశ్చ్రేరాపహృతసకల శ్రీకరాకాశశాంకా
వస్థాపన్నంశి శిరహృతతత్పత్ర జాతం యధాగం ॥ 46 ॥

తాత్పర్యము :

మరియునున్మాదవశంబున యడవియందు తోవలేనిచోట్ల సంచరించుటచే కంటక పీడితములగు పాదములు గలిగినట్టియు, నచ్చుటచ్చుటమూర్చచే శిలా ప్రదేశములపడి పొర్లాడుటచే నుబ్బి కాయలు కాచిన శరీరము గలినట్టియు, ప్రాతఃకాలమున కాంతిరహితమైన పూర్ణచంద్రునివలెను ఆకురాలు కాలమందలి వృక్షమువలెనున్న నాయక్షుని జూచెను.

శ్లో॥ పశ్యన్నేవంవృత నుతమతౌ చింతయా సంవృతాత్మా
సోయంశక్రస్యచవరవధూరస్యతద్యోషితశ్చ ।
భోగాస్వాదక్రమనిగదనే శక్తరూప ప్రబోధా
దుష్టా వస్థాబతహతవిధే రాగతాచైతయోర్వా॥ 47 ॥

తాత్పర్యము :

అట్టియక్షుని జూచుచునే, ఓహో! యీయక్షుడు నీయక్షాంగనయు, నింద్రుని యొక్కయు శచీదేవి యొక్కయు భోగసంపత్తు యొక్క యనుభవంబిట్టిది గదాయని తెలియఁజేయు సామర్థ్యముగల సౌందర్య భోగములగలవారు. ఆహా! ఇట్టివారికిని ఎట్టిదురవస్థ సంభవించెనని మేఘుఁడు తనలో తాను చింతించెనని తాత్పర్యము.

శ్లో॥ వృంతస్పర్శోఽప్యకురుతమహార్హ ప్రసూనాంచితాయాం
తచ్ఛయ్యాయాం ప్రచురతరతత్కంటకానీత బాధాం।
సంప్రత్యేకౌకఠినవిషమక్షోణి దేశేశయాతే
కింవాకార్యం స్వవిరచిత దుష్కర్మణి ప్రాణిజాతే ॥ 48 ॥

తాత్పర్యము :

శాపమునకు పూర్వము వీరు మిగుల రమ్యంబై మృదువైన పూలసెజ్జయందు శయనింప తొడిమె తాకును గూడ వీరి శరీరము సహింపలేక పోయెను. అట్టివీరిప్పుడు నిమ్నోన్నతమగు కటిక నేలల శయనింపవలసివచ్చెగదా! లోకమున జంతువులు తాము చేసిన కర్మంబనుభవింపక తీరదుగదాయని మేఘుడు వీరినిగూర్చి విచారపడెను.

శ్లో॥ ధాతాప్యాసీద్విదళిత శిరాభిక్షుక స్సోళికాక్షః
పద్మాక్షోపి శ్రితబహుత రాకారగర్భాధివాసః।
సర్వంచైతత్స్వవిరచిత దుష్కర్మణాంసిద్ధిరూపం
తత్స్యాన్నాహంకిముసమయతో వృద్ధ్యవృద్ధ్యోర్హి పాత్రం ॥ 49 ॥

తాత్పర్యము:

పూర్వము బ్రహ్మదేవుడనృతమాడుటచే యపూజ్యుఁడైనట్లును, తల గొట్టబడినట్లును, బ్రహ్మశిరంబు ఖండించిన యీశ్వరుడు భిక్షకుడైనట్లును, భృగుమహర్షి శాపంబున నవతారాంతరములయందు గర్భవాసదుఃఖము పొందినట్లును, పురాణప్రసిద్ధములు. గావున సృష్టిస్థితిలయాధికారులైన ముమ్మూర్తులంతటి వారికిని దురత్యయంబగు, దుష్కర్మము సామాన్యుల పరిభవింపక మానదు. కాలవిశేషముచేత నట్టి వికాససంకోచములకు మేఘుడునూ పాత్రుడగుచున్నవాడే వర్షాకాలమున పూర్ణుడైయుండి, శరత్కాలమున గౌరవహీనుడై నామమాత్రావశేషుడగుట లోకప్రసిద్ధము.

శ్లో॥ ఏవంమత్వానిజ విలసనో త్ఫుల్లజాతి ప్రసూన
వ్యాజాత్సంపాదిత మృదుహసశ్రీవిరాజన్ను ఖేందుః।
గంభీరేణ స్తనిత వచసా భవ్యపాత్రం వధూటీ
భావత్కేతి స్ఫుటమ్మకథయద్రామమే వాజంనేయః ॥ 50 ॥

తాత్పర్యము:

ఈప్రకారము, వర్షకాలమందు వికసించిన జాజిపూవులనెడి నవ్వుచే విలాసముగల ముఖచంద్రుడు గలవాడై, యా మేఘుఁడు గంభీరములగు యురుములనెడి వాక్యములచే నీసతి క్షేమవతియని, హనుమంతుడు రామునకువలెనే యాయక్షునకు మిక్కిలి స్పష్టముగా చెప్పెను.

శ్లో॥ వ్యాకోచత్వోపహిత సుషమా విభ్రమేణేవపద్మం
వాసంతాప్త్యాసితకర ఇవప్రాంశుచంద్రోదయేన ।
యాదోనాథఃప్రణయ సుహృదాజీవనాధానకర్త్రా
శ్రుత్వావార్తామమృతమధురాం కామపి ప్రాపశోభాం ॥ 51 ॥

తాత్పర్యము:

తనకు జీవనదానంబోసగిన ప్రియస్నేహితుడగు మేఘునివలన నమృత సమానమగు వార్తను విని యాయక్షుడు, వికసించుటచే శోభతో గూడిన పద్మమువలెను, వసంతాగమముచే చంద్రునివలెను, పూర్ణచంద్రోదయమున సముద్రమువలెను చెప్పనలవిగాని శోభను పొందెను. ప్రియురాలి శుభవర్తమానము వినుటచే వియోగముచే కృశించిన యాతనికి మరల శోభకలిగెనని తాత్పర్యము.

శ్లో॥ క్షేమోదన్త శ్రవణజనితా నందపారాసిమగ్న
స్తత్సంలగ్నా శయ ఇవకలామాత్రముత్తిష్ఠ మానః ।
సమ్మోదోద్య ద్వికృతి విలసద్భాషితః కింకిమూచే
సాప్రోవాచేత్యధిగతరసస్తం జగాదేతియక్షః ॥52॥

తాత్పర్యము:

ఆయక్షుడు ప్రియురాలి క్షేమ సమాచారమును విని యానందించినవాడై యొక క్షణమా లోచించు వానివలె నుండి అనగ నానందపరవశముచే వైమఱచి సమ్మోదవికారముచే నొప్పుచున్న ప్రియభాషణుండై, తన ప్రియురాలేమి చెప్పెనేమి చెప్పెనని యాసక్తితో నా మేఘునడిగెను.

శ్లో॥ తత్సమ్మోదోచిత మమృత దస్సన్ని గద్యప్రియోక్తీ
స్తేనాక్లప్తప్రియసువచనస్సాధుశిశ్రాయనాకం ।
స్మారంస్మారం సచసహచరీ సంగమార్ధభిలాషాం
స్తస్థౌశాపావధిమజగురోర్బోధ మాకాంక్షమాణః॥ 53 ॥

తాత్పర్యము:

మేఘుడిట్లా యక్షాంగన వృత్తాంతమును చెప్పి, యాయక్షునిచే ప్రశంసింపబడినవాడై తానాకాశము నాశ్రయించెను అనగా తనమార్గమున బోయెననుట. ఇచ్చట నీయక్షుడును ప్రియురాలి సంయోగమునకై యువ్విళ్ళూరుచు, శాపావధినిగూర్చి యుత్థానైకాదశయందు విష్ణుమూర్తి ప్రబోధమును నిరీక్షించుచుండెను. "శాపాంతోమే భుజగశయనా దుత్తితేశార్ఙ్గపాణౌ", అని యక్షుడు కాళిదాసుని యుత్తర మేఘమున చెప్పినట్లు యుత్థానైకాదశి తనకు శాపావధియగుటచే నద్దానికై నిరీక్షించుచుండె.

శ్లో॥ ప్రావృట్ప్రాపాసపదివిరహిక్షోభ సంధానదక్షా
కేతక్యాదిప్రసవరజసా స్వాదమత్తద్విరేఫా ।
గర్జానాదక్షణరుచిహత శ్రోత్ర నేత్రప్రశస్తిః
ప్రాంచద్ఘాసాంతరితవసుధా పూరితా శేష వాపి ॥ 54 ॥

తాత్పర్యము:

మేఘుడాకాశము నంటగానే, వర్షాకాలము ప్రాప్తించి, విరహిజనుల ధైర్యమును పోగొట్టుచు, మొగలి మొదలగు పుష్పముల వికసింపఁజేసి తుమ్మెదల మదింపజేయుచునూ, ఉరుములచే కర్ణములకు వేధ గావించుచూ, మెఱుపులచే నేత్రముల మిరుమిట్లు గొల్పుచు, భూప్రదేశంబుల పచ్చికచేతను, దిగుడు బావుల నుదకము చేతను నింపినదాయెను.

శ్లో॥ మేఘారావస్ఫుటితహృదయాలంబనార్థంప్రియాళీ
కాశ్మీరశ్రీలసదురసిజా సంగ సంగోప్యమానం ।
కృత్వాగాఢంహృదయమధతద్బాహువల్లీ నిబద్ధా
యస్యాంసర్వేవ్యపగతశుచశ్శేరతే కామిలోకాః ॥ 55 ॥

తాత్పర్యము:

ఆవర్షకాలమందు కాముకులు మేఘధ్వనికి జడిసిన తమ హృదయముల ప్రియురాండ్ర స్తనాతరమున సంగోప్యం బొనర్చినవారై, వారిచే దృఢముగ నాశ్లే షింపబడిన వారగుచూ మనమును దృఢపఱచికొని పోగొటబడిన వియోగతాపముకలవారై నిరాటంకముగ శయనించుచున్నారు. వర్షకాలముద్దీపన విభానమగుటచే, వృద్ధినొందుచున్న విరహతాపముగల కాముకులు, తమప్రియురాండ్ర సాంగత్యము బడసి యధేచ్ఛగ సుఖించుచుండిరని తాత్పర్యము.

శ్లో॥ **రంగే తారాపథ పరిసరే సూత్రధారేణ నవ్యాం**
భోవాహేన స్తటితముంజు ధ్వాన సక్తాంతరాళే ।
ప్రోద్యజ్జాతి ప్రసవణరససం స్వాదనక్షీబభృంగా
రావేగానేలసతితటితో భాన్తి సంక్లుప్త లాస్యాః ॥ 56 ॥

తాత్పర్యము:

ఆకాలమందాకాశమనెడి నాట్యరంగమునందు, మేఘగర్జనము మృదంగ ధ్వనిగను, జాజి పూవుల తేనేగ్రోలి మదించిన తుమ్మెదల ఝంకారము సంగీతముగానుండగ, మేఘుడనెడు సూత్రధారునిచే నాట్యము చేయింపఁబడు స్త్రీలవలె మెఱుపులు ప్రకాశించెను. ఈ వర్షకాలమున స్వాభావికములగు గర్జాది చిహ్నముల పరికించిననది యొక విలాసినీ నాట్యమును సూచించుచున్నది. ఇక నాట్యములకు వలయు రంగప్రసాదనాదులిట్లు నిరూపింపబడియె.

శ్లో॥ **యక్షావస్థాకలన జనిదీ ప్రానుకంపేవశంపా**
వల్లీపాథోరహిత జలదాదత్త హంసప్రసంగా ।
సంపుల్లశ్రీ కలితకమలా మోదభాస్వద్దిగంతా
ప్రావిర్భూతాశరధుపగత స్వాగతాహంసనాదైః ॥ 57 ॥

తాత్పర్యము:

శాపావధియగునుత్థానైకాదశి శరత్కాలమందగుటచే ప్రావృట్కాలానంతరము శరత్కాలము వర్ణింపబడుచున్నది. ఆశరత్కాలము మెరుపులు లేక, యుదకశూన్యంబులగుటచే తెల్లనివగు మేఘములు కలదియును, వికసించిన కమలముల పరిమిళముచే

వ్యాపించిన దిక్కులుకలదియు, హంస క్రేంకారములచే స్వాగతమీయబడినదియునై వియోగావస్థయందు దుఃఖించుచున్న యక్షునిగని జాలినొందినదివలెనె శీఘ్రముగ నావిర్భవించినట్లు త్రేక్షింపబడియె.

శ్లో॥ యక్షీభూయస్త్వమపహసతి స్వప్రసూత ప్రసూన
చ్ఛాయా భారః కిమితి సుమనా జాతిరాశాంతజృంభా ।
స్వాపత్యాంభోజనివదనత శ్రీస్సమేత్యస్తితాత్ర
వ్యాఖ్యాత్రీవభ్రమరమధురా రావకైః పద్మినీయం ॥ 58 ॥

తాత్పర్యము:

వర్షాకాలమున జాజులు విస్తారముగ పుష్పించి శరత్కాలమున తగ్గిపోవును, ఆ తగ్గుట, కొద్దికాలములో భర్తృసమాగమానందమున వికాసము జెందునాయక్షాంగన చిరునవ్వు తనను పరిహసించునని (నవ్వునకును తెల్లని పుష్పములకునుపమానోపమేయ భావముగాన) "సుమన" (జాజి చెట్టునకు మఱియొక పేరు, మంచిమనస్సుకలదియనియు నర్థము) యనుతన నామమును సార్థకము నొందించుకొనుటకు, తన వికాసమును చాలించెనాయన్నట్లుత్రేక్షింపఁబడియె. మఱియు శరత్కాలంబున పద్మములకు వికాసంబధికము. కావుననప్పుడు పద్మిని (తామరతీగె) పద్మంబను తనముఖమునుండి బయలు వెడలు మిళింద బృంద ఝుంకారరూపంబులగు పలుకులచే, యక్షాంగనా ముఖంబు పద్మ సమాన సంపత్తుగలదని (పద్మినీ జాతి స్త్రీ యగటనున్నా) నలు దెసలఁ బ్రకటించుచున్నది వలెనేయుండే. పద్మము లక్ష్మినివాస స్థలంబు గాన నామె ముఖమును పద్మసదృశంబగుటజేసి, సిరి తులదూగుచుండెనని తాత్పర్యము

శ్లో॥ సోయంనిత్యం ప్రియ సుహృదితి ప్రత్యయోనైవకార్య
స్స్వస్యాత్మాపిస్వవిపదిభవేన్నైవకార్యాత్రశంకా ।
యస్మాద్యః ప్రాగ్జలధరతతేరాత్మభూతో నితాన్తం
తద్విచ్ఛేత్తభవతి ఘనతా పాయతో మాతరిశ్వా ॥ 59 ॥

తాత్పర్యము:

లోకమందొకనిని వీఁడు మన స్నేహితుడుగదాయని యెల్లప్పుడును విశ్వసింపగూడదు. తనస్వరూపమైనను తనకొకప్పుడు విపత్కారణమగుచుండును. ఇదియథార్థమే. ఏలనన వర్షకాలమందు మేఘమునకు స్వరూపమగు

వాయువీశరత్కాలమున ధూమాదులు విడుటచే తేలికయైన, తనస్వరూపమేయగు మేఘమును భేదింప సమర్థమగుచున్నది. అనగ శరత్కాలమున నుదక శూన్యంబులగుటచే మబ్బులు తెల్లనై ఖండఖండములుగ వాయువుచే నెగరగొట్టబడుచుండుట స్వభావమని తాత్పర్యము.

శ్లో॥ లక్ష్మీవక్షోరుహశిఖర సంఘర్షణాద్వాత్మనూనో
శ్చంద్రస్య శ్రీవ్యతికర నిరీక్షా ప్రమోదాశ్రితస్య ।
సంరంభా ద్వాముఖరితదిశ స్సింధుబంధోరమేశో
నిద్రాముద్రాంసపది విజహౌ పాణి సంస్పృష్ట నేత్రః ॥ 60 ॥

తాత్పర్యము:

లక్ష్మీస్తనసంఘర్షణము చేతనో, శరత్కాలమందు చంద్రునికి విశేష కాంతి కలుగుటచేనైన సంతోషముచే గంభీర నాదముగల సముద్రుని సంరంభము చేతనో యన్నట్లు విష్ణుమూర్తి మేల్కొంచెను లోకమున నిద్ర జెందువారికి కఠినవస్తుస్పర్శనము చేతను, గొప్ప ధ్వని చేతను నిద్రాభంగమగుట స్వభావము, ప్రబోధనైకాదశి కార్తీక శుద్ధమందగుటచే, చంద్రునకు పూర్ణత్వము, శరత్సమయవికాసత్వము నందువలన, సముద్రమునకు గంభీరఘోష గలుగుటయు సంభవించుచున్నయది. నిద్రలేచునపుడు హస్తాగ్రంబుల నేత్రంబులస్పృశించి, వానిగాంచుట ధర్మశాస్త్ర విహితము "కరాగ్రేవసతేలక్ష్మీః కరమధ్యే సరస్వతీ" అని ప్రసిద్ధము. జగత్కర్తయగు విష్ణువును ధర్మసంగ్రహార్థమిట్లాచరించెనని తాత్పర్యము.

శ్లో॥ సమ్యక్త్యక్త ప్రకృతి వికృతే రాత్తసమ్మోదవృద్ధే
రుద్యత్సన్మానసగతివశాత్త్రేంకృతైర్హంసపాళేః ।
శ్రుత్యానంద ప్రకటనచణైర్భవ్య వాక్యప్రసారై
రున్నిద్రోఽభూత్సపదికమలా కాముక శ్శేషతల్పాత్ ॥ 61 ॥

తాత్పర్యము:

వర్షకాల జన్యమగు వికారమును విడచి మానససరస్సునందు సంచరించుటవలన సంతోషాతిశయముగల హంసలయొక్క శ్రవణానందకరములే శుభములగు కేంకారములచేతను, మాయావికారమును విడనాడి మానసికపూజచే బ్రహ్మానందమును పొందిన యోగిసమూహము యొక్క పరమానందమును ప్రకటించునట్టి స్వస్తివచనములచేతనువలె విష్ణుమూర్తి శేషశయ్యనుండి లేచెను.

శ్లో॥ శయ్యాంముచత్యహిపతిమయీాం మాధవేసోపి యక్ష
శ్శాపోన్నీతక్రశిమరహితః పూర్ణిమాచంద్రశోభః ।
కాంతాంద్రష్టుం త్వరిత హృదయ స్స్వాంపురీంసంప్రయాతుం
తస్మాద్దేశాన్నిరగమదతి ప్రీతిసంసక్త చిత్తః ॥ **62** ॥

తాత్పర్యము:

విష్ణుమూర్తి నిద్ర మేల్కాంచినతోడనే ఆయక్షుడు శాపమువలనైన దుఃఖములను విడిచి రాకాచందునివలె, వెలుంగుచు, భార్యను జూచుతొందరతో నాచిత్రకూటమును వదలి తనపట్టణమునకు సత్వరంబుగ జనియె.

శ్లో॥ మధ్యే వైమానికమథ పథః ప్రేక్ష్యయక్షేశభృత్యం
తద్విజ్ఞాతస్వయువతిశుభో దంతనిర్ధూత ఖేదః ।
శాపోన్ముక్తస్తవసహచర స్త్వద్దిదృక్షావశాత్త్మె
వాయాతీతి ప్రవదతుభవా నిత్యవోచద్రసాత్సః ॥ **63** ॥

తాత్పర్యము:

ఈ విధముగా వెళ్ళుచూ, మార్గమధ్యమందలక నుండి వచ్చుచుండిన యొక కుబేర భటునిఁజూచి, తన భార్య క్షేమవృతాంతమును విని మిగుల సంతోషించినవాడై, విమానమువలన శ్రీఘ్రముగ వెళ్ళగలవు గావున, నీ ప్రియుడు శాపావధిగడచుటచే నిన్ను జూచుటకు వచ్చుచున్నాడని యాయక్షితో జెప్పుమాయని సంతోషముతోఁబలికెను.

శ్లో॥ తంవీక్ష్యయంసపది ముదితో వారివాహోవలోకా
త్కేకీవాలంద్రుతతరగతి స్తాముదాచ ప్రవృత్తిం ।
పుష్పా నేహాగమనవశతస్సద్వనీ వాభిపూర్ణ
శ్రీసంసక్తాసమభవదసౌ విహ్వాలాసమ్మ దేన ॥ **64** ॥

తాత్పర్యము:

ఆ వైమానికుడు తన స్నేహితుడైన యక్షుని జూచి మేఘదర్శనముననుప్పొంగు నెమలివలెనే మిగుల సంతసించినవాడై శీఘ్రముగాబోయి యక్షాగమనమును, వానిప్రియురాలికెఱింగించెను, ఆమెయు వసంతాగమమున నూతనశోభవహించు వనలక్ష్మివలె పూర్ణమైన శోభకలదై మిక్కిలి సంతోషించె.

శ్లో॥ భర్తాగచ్ఛేదితి సరభసా సంయమత్యాగలోలా
శ్రీదేవీ సమ్మదకృతికృతే పూజనాయైవసాధూన్ ।
ఆప్తైరర్థైరధివినయమాహ్వాపయత్తే పిసన్త
శ్శృత్వాగర్జామివ వినన్నృతుర్నీలకంఠా ఇవాలం ॥ 65 ॥

తాత్పర్యము:

ఆయక్షాంగన తనభర్త వచ్చుచున్నాడని విని యంతకుమున్నాచరించుచున్న పరదేవతా పూజాదీక్షను సమాప్తి నొందింపఁదలఁచి దేవీ ప్రీతికొరకు భోజనాదుల నిడుటకై యచ్చటి సత్పురుషులను వినయవిధేయురాలై యాప్తులచే పిలిపించెను. అప్పుడా వార్తను విని యాజనులు ఘనాగమంబునందాండవమాడు నెమళ్ళవలె మిక్కిలి సంతోషముతో నుప్పొంగిరి. ఇదివరలో నీయక్షాంగన ప్రోషితభర్తృగను నీ సమయమున సమాగచ్ఛత్పతికగనలంకార శాస్త్రజ్ఞులచే పరిగణింపఁబడును.

శ్లో ॥ తస్మిన్నేవప్రకృతసమయే సర్వవస్తు ప్రశస్తి
వ్యాప్త గేహేసకల సుజనే తత్ర దర్భా ప్రవృత్తే ।
గేహిన్యాంచప్రకృతకృతిషు వ్యాపృతాయాంసయక్షః
ప్రాప్తఃశ్రీదేవ్యధిగత పరప్రోత సౌభాగ్యపుంజః ॥ 66 ॥

తాత్పర్యము:

ఆ దినముననే బ్రాహ్మణ భోజనాదికమునకు వలయు సమస్తపదార్థంబులచే తులతూగుచుండు నాగృహమందు, బ్రాహ్మణోత్తములు నియమత్యాగకాలోచిత హోమాదికంబుల నెరవేర్చుచుండగా, నాయక్షియు నాయాపూజావ్యాపారముల పరవశచిత్తయైయుండ, పూజాదికముచే ప్రసన్నురాలైన శ్రీదేవీవర ప్రభావ సంజనిత ఫలోదయమాయను నట్లాయక్షుడును గృహంబుసేరె.

శ్లో॥ పశ్చాదేషాప్రణియినిమహాగంధ తైలావ సేకా
దుస్పృష్టాం గేమహితపయసా కల్పితస్నానశుద్ధే ।
స్నాతాదివ్యాంబర వరధరాక్లుప్తనానావిభూషా
వల్లీభాన్నిబిడకుసుమాసక్త తారేవ రాత్రిః ॥ 67 ॥

తాత్పర్యము:

యక్షుడు గృహమునకరుదేరగా సుగంధతైలముచే నభ్యంగనముగావించి యనంతరమాయక్షాంగనయు, స్నానంబుజేసి పరిశుభ్రురాలై దివ్యాంబరముల ధరించి, యాభరణంబుల నలంకరించు కొనుటచే, పుష్పించిన తీగెవలెనూ, నక్షత్రయుక్తమైన రాత్రివలెను ప్రకాశించెను.

శ్లో॥ జాతేపాకేపరముపగతాన్భూరిసాధూస్సుగంధై
రామోదాఢ్యైర్వివిధ కుసుమ స్రగ్భిరర్ఘాంబ రైశ్చ ।
రత్న వ్రాతైర్ద్రవిణనికరైః కామధేనూపమాసా
కార్షీత్సర్వానపిచముదితాన్ దేవతాబుద్ధిసక్తా ॥ 68 ॥

తాత్పర్యము:

వంటయైన తర్వాత కామధేనువుతో సమానురాలైన నాయక్షాంగన వచ్చిన పెద్దల నందఱిని కస్తూర్యాదులచే మిళితమగు చందనముల చేతను, అనేక విధములగు పుష్పమాలికలతోడను, అర్ఘాంబరములచేతను, రత్నసమూహముల చేతను దేవతాబుద్ధితో వారిని పూజించె.

శ్లో॥ సాసంశుద్ధాంబరవరధరా సౌరభేయీఘృతాక్తై
ర్దీపై స్సజ్యోతిషమివదివం మేదినీం స్వాకృతిం తాం ।
కుర్వాణాలం మహితతులసీ మంటపేరత్నక్లృప్తే
సంపూజ్యశ్రీవరతనుధియా నర్చచర్చావదోషాన్ ॥ 69 ॥

తాత్పర్యము:

అంతట నాయక్షాంగన శుభ్రవస్త్రధారిణియై, యావునేతిదీపముల, రత్నాలంకృతంబగు తులసీ మంటపమందమర్చి పరదేవతాబుద్ధితో పండితులనచ్చట పూజించెను. కార్తీక ద్వాదశికి విష్ణుమూర్తి క్షీరాబ్ధినుండి బృందాపరజన్మంబగు తులసీ సన్నిధానంబున కేతెంచును గాన నా దినమున తులసీ మంటపమున నామలకఫలంబుల గోఘృతంబుచే దివ్వెలనుంచి, దానంబొసంగిన, నక్షత్రలోకము చేరుదురని పురాణ ప్రసిద్ధము గాన భక్తినమ్రరాలగు నాయక్షి యిట్లొనర్చె.

శ్లో॥ ఏతద్దత్త ద్రవిణభరతస్తానితానిప్రశస్తా
న్యా దేయన్యాభరణకరణాన్యశ్రమంవిశ్రమోఽభూత్ ।
కార్యంతత్త ద్వ్రత సుమహితో ద్యాపనం చేతి తేషా
మామోదోద్య త్ప్రణయవచనా న్యాబభూవుస్సమంతాత్ ॥ 70 ॥

తాత్పర్యము:

ఈయక్షుడు సత్కరించిన ద్రవ్యముచే సాయాయాభరణములకు గావలసిన రత్నాదుల సంపాదింపవచ్చుననియు, సుఖవిశ్రాంతి గలిగెననియు, తాము ప్రారంభించిన వ్రతములకుద్యాపనంబు జేసికొనవచ్చుననియు, నా బ్రాహ్మణులు పలువిధముల సంతోష వాక్కులను పలికిరి.

శ్లో॥ అన్నైర్నానాఫలరసహితై రద్భుతాస్వాదరూపై
ర్నానాభక్ష్యైరతిరసభరై స్సాధు సంభుక్త శిష్టైః ।
తాదృక్పత్నీ కరకలనత స్సంభృతాస్వాదభారై
ర్భుక్త్వా ప్రీతిం సమగమదసౌ నిర్జరాధీశ మాన్యః ॥ 71 ॥

తాత్పర్యము:

అనేకములైన ఫలరసములచే రుచ్యములై, క్రొత్తచవులనొప్పుచున్నట్టియు, నానాభక్ష్యములతో గూడినట్టియు, మిక్కిలి రసవంతములైన అన్నములను, బ్రాహ్మణ భోజనానంతరమున, భార్యతనకు స్వయముగా నొసంగుటంజేసి మిక్కిలి రుచులూరుచు భుజించి యాయక్షుడు సంతోషమును జెందెను.

శ్లో॥ భర్త్రాసత్రాసమభిమతమా స్వాద్యతత్తత్పదార్థాన్
విశ్లేషేయే మనసివిహితాః ప్రక్షమాభోగ పాళేః ।
తాస్తానన్యానపికుముదినీ బంధుభానూంశ్చకోరీ
వాసంకోచంసమనుభవతీస్మాథయక్షీ సతీద్యా ॥ 72 ॥

తాత్పర్యము:

తరువాత నాయక్షాంగన, తన భర్తతోగూడ నాయాపదార్థముల యథేచ్ఛగ భుజించి, విరహదశ యందు వారన్యోన్యమూహించుకొనిన నాయాసంభోగ సమయ వ్యాపారముల, ఆలింగనాదులనుట, చకోరాంగన తనకు జీవనాధారంబగు

చంద్రకిరణంబులవలె నసంకోచంబుగ నాప్యాయతతో ననుభవించె, చకోరపక్షులు వెన్నెలను తిని బ్రతుకుగాంచునని ప్రసిద్ధి.

శ్లో॥ పరశ్వస్స్వంద్రష్టుంసముపగత మేతంస్వ విహితా
పదస్సమ్ముక్తంతంపరముదగధీశః ప్రణయతః ।
సమాలింగ్య ప్రేమ్ణామణిమహితపీఠే పరిజన
ప్రణీతేసం వేస్య ప్రియవచనమూచేసభిధియా ॥ 73 ॥

తాత్పర్యము:

యక్షుడు తానువచ్చిన మూడవనాడు కుబేరదర్శనార్థమై జనగా నాకుబేరుడు శాపము నుండి విడువబడినవానిని కౌగిలించుకొని రత్నపీఠమందు కూర్చుండబెట్టి తనకు పరిజనుండైననూ ప్రేమాతిశయంబున సఖునిగా భావించి గౌరవపూర్వకముగ ప్రసంగించెను. ఇందువలన ధర్మయుక్తులెన ప్రభువు లపరాధులయెడ కినుకవహించి శిక్ష యొనర్చినను, దీర్ఘక్రోధులుగాక పశ్చాత్తప్తులయినయెడ, పరిజనులయందైన గౌరవభావముంచి సమయానుకూలముగ సన్మానించుచు వారియౌదార్యమున ప్రకటింతురనుట ప్రసిద్ధమగుచున్నది.

శ్లో॥ జిత్వాహృషీక నికరం నిశినీరజాత
సందోహమిందురివ కామవశానయోఽపి ।
ధర్మేరతస్సమభవో భవభీత చిత్తో
జాయాపి తేపరశివ ప్రమదార్చి తాత్మా ॥ 74 ॥

తాత్పర్యము:

మున్ను కామవశుడవై నియత కార్యముల నేరవేర్పకుండుటచే, క్షితుడవయ్యును, వియోగసమయంబున పాపభీతిచే ధర్మరతుండవై, పగలత్యంత వికాసము జెందియున్న పద్మములను రాత్రిచంద్రుడు ముకుళింపఁజేసినట్లు, ప్రకృతికిలోనై యధేచ్ఛగ కామానుషంగంబులగు నింద్రియములనిగ్రహించి కృతార్థుండవైతివి. నీ సతియు, సతీధర్మావలంబ్యురాలై పరదేవతా ధ్యానామోద పరవశాత్మయై కాలంబుగడపి కీర్తినిగాంచెను.

శ్లో॥ అన్యోన్యప్రణయభరేణచక్రవాక
ద్వంద్వ ప్యేవహియువయోస్స దాశ యేన ।
సంహృష్టోభవమసికాంత నిత్యధర్మా
జానేహంతవకిమభీప్సితంవదాద్య ॥ 75 ॥

తాత్పర్యము:

మోహాతిశయంబున వియోగమందును, పరాంగనా సంగబుద్ధియు, పరపురుషాభిలాషయు లేక, చక్రవాక మిథునమువలె నన్యోన్య ప్రేమగలిగి కష్టకాలమును గడపిన మీరిద్దఱి యోగ్యతకును సంతసించితిని. కావున మీయభీప్సితము నెరవేర్చెద, నెద్దియోదెల్పుము.

శ్లో ॥ ఉదిత స్త్విితి తేనసప్రమోదావృత చిత్తః పునరేవ మేనమూచే ।
అనుజీవినియంతృతా నృపాణా ముచితా దేవసహస్వ మేపరాధం ॥ 76 ॥

తాత్పర్యము:

కుబేరుడిట్లు చెప్పగా నాయక్షుడు సంతోషించినవాడై, ప్రభువులకు భృత్యులయందు సర్వాధికారముగలదు కావున నాతప్పుక్షమించుటయే నాకువరంబొసగుటయని చెప్పె.

శ్లో॥ తవచరణాంబుజానుసరణం శరణం భవతాత్సధామమ
త్వయి సదయేసమస్తమపిమేకరకేతనకల్పకం నకిం ।
ఇతివినయేనవక్తరిపరంద్విగుణీకృత కారుణీభర
సమిదమువాచవాచమధరీకృతసౌధ ఝరీరమాధురీం॥ 77 ॥

తాత్పర్యము:

నీ పాదపద్మములే నాకురక్షకమగుగాక, మీయనుగ్రహముకలదేని సర్వము నాకు హస్తగతమే కదాయని యిట్లు వినయనమ్రుడగు నాయక్షుని జూచి, మిగులదయకలవాడై యమృతంపుసోనల నీసడించు మాటలచే నిట్లనియె.

శ్లో॥ మదుదంచితదుస్సహార్తి శిక్షా మనుమన్యాత్మనిమామకీన సేవాం ।
ప్రతికామయ సేతతోఽత్రమాభూత్పరతంత్రత్వమితః ప్రభృత్యవన్యాం ॥ 78 ॥

తాత్పర్యము:

నీకు బాధాకరమైనను నేవిధించిన శిక్షననుభవించియును తిరిగి నా సేవనే గోరుచుండుట నీవినయసౌజన్యాదుల వెల్లడించుచున్నది. కావున నిదిమొదలు నీకు సేవావృతి మూలకమగు పరతంత్రము లేకుండునట్లు వరంబొసంగితి.

శ్లో॥ సఖ్యుర్భావేనైవమేవ ప్రహృష్టః
కోశాగారాన్మామకీనాద్ధనాని।
గృహ్ణన్నిష్టాన్యేవభూయాంసి నిత్యం
సాకం ప్రేయస్యాత్రివర్గం స్వదస్వ ॥ 79 ॥

తాత్పర్యము:

నాతోనిట్లు స్నేహభావమునేపూని 'సేవకోవృత్తివిడిచి యనుట' నాధనాగారమునుండి నీకిచ్చువచ్చిన ధనముంజేకొని యథేచ్ఛగ యనుభవించుచూ నీ భార్యతో గూడి సుఖములబడయుము.

శ్లో॥ యక్షనాధవచనంనిశమ్యతత్సంప్రహృష్టహృదయోవదత్సు।
కోపబీజమివ భాతి తేదయా వాక్యమాకలనతః కరోమికిం ॥ 80 ॥

తాత్పర్యము:

యక్షుడా కుబేరుని వాక్యమువిని యల్పుడనైన నా కిట్టి స్వాతంత్ర్యము కల్పించుట మొదలుగాగల వరంబు లొసఁగుట నాగ్రహముచేతనేమోయని భయపడుచుంటి నేమిచేయగలనని వినయముతో పలికె.

శ్లో॥ ఇతివదత్యనుజీవినియక్షరాట్ప్రహసితానన ఏవజగాదసః।
నృపవచఃకరణంహ్యాను జీవినాం సుకృతపత్కురు మేవచనంసఖే ॥ 8 ॥

తాత్పర్యము:

ఆయక్షుని మాటలు విని నవ్వుచు, నాకుబేరుడు వానితో భృత్యులు ప్రభువులమాటవినుట యుక్తము. నే జెప్పినచొప్పుప్రవర్తింపుమని పలికె.

శ్లో॥ ఇతినిగదితమాకయ్యభర్తు
ర్నియమనముత్తమగాత్రతః పగృహ్యా
ప్రముదితహృదయఃప్రవిశ్వ గేహం
సమవద దాత్మవధూంసమగ్ర మేవ ॥ 82 ॥

తాత్పర్యము:

ఆ కుబేరుని పలుకులు విని వానియాజ్ఞతలనిడుకొని, సంతోషముతోనింటికి పోయి తన భార్యకీవృత్తాంతముఁ చెప్పెను.

శ్లో ॥ తద్వాగాకలనాత్పరంముదితయాసఖ్యాసమంధర్మతః
పాతన్నానవిధింవిధాయవిధివన్నిధ్యాత వాగ్దేవతః ।
త్రైవర్గేవిహితాదరస్సమరుచిస్వాత్మానుకూల క్రియా
సాహిత్యాం చితయోగ్యతావిలసితఃకాలం వినాయాద్భుతం ॥ 83 ॥

తాత్పర్యము:

ఆ భర్త చెప్పిన మాటలను విని మిగుల సంతసించిన భార్యతో గూడయథాశాస్త్రముగ ప్రాతస్నానాదికృత్యముల దీర్చి వాగ్దేవినుపాసించువాడై, ధర్మార్థకామములయందు సమానమగు ఆసక్తితో, తాఁయనుష్ఠానంబులకనుగుణ్యంబగు ప్రపర్తనగలవాడై ఇతరులుకాశ్చర్యకరమగునట్లు కాలక్షేపము జేసెను.

ఇతి శ్రీ కోరాడ రామచంద్ర కృత "ఘనవృత్త" నామ్ని మహాకావ్యే ద్వితీయస్సర్గః ॥

ఇది శ్రీకోరాడ రామచందకృతమగు "ఘనవృత్త"

మహాకావ్యంబు రెండవసర్గము